


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మే 17, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## యూకే పార్లమెంట్ బరిలో తెలుగు బిడ్డ



సిద్దిపేట: యూకే పార్లమెంట్ ఎన్నికల బరిలో తెలంగాణ బిడ్డ నిలిచారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ లేబర్ పార్టీ నుంచి ఆయనను అభ్యర్థిగా ప్రకటించింది. శనిగరం గ్రామానికి చెందిన ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో ఉదయ్ జన్మించారు. తల్లిదండ్రులు హనుమంతరావు, నిర్మలాదేవి. బ్రిటన్‌లోని ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. కష్టపడేత త్వం కలిగిన ఉదయ్ అంచెలంచెలుగా ఎదిగారు. ప్రపంచం, భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావా న్ని ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ అనే థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. మంచి వక్తగా పేరు సంపాదించా రు. సర్వే ఫలితాల ప్రకారం ఈ ఎన్నికల్లో ఉదయ్ గెలిచే సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నా రు.

## కవిత బెయిల్ పిటిషన్‌పై సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సీబీఐకి నోటీసులు జారీ చేసింది. బెయిల్ కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను గురువారం జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారించారు. కవిత తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపిస్తూ.. ఈడీ కేసులో జ్యుడీషియల్ కస్టడీలోవున్న పిటిషనర్‌ను సీబీఐ కూడా అరెస్టు చేసిందన్నారు. కవిత అరెస్టుకు అనుమతిస్తూ.. సీబీఐకి ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. అనంతరం కవిత బెయిల్ పిటిషన్‌పై వైఖరి తెలపాలంటూ సీబీఐకి న్యాయమూర్తి నోటీసులు జారీ చేశారు.



# రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుదాం

### వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ, స్టాంప్‌డ్యూటీ సవరణపై అధ్యయనం

జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలి.. మద్యం అక్రమ రవాణా నివారణకు చర్యలు

ఆదాయం పెంచేందుకు పనిచేయాలి.. రాష్ట్ర బడ్జెట్ టార్గెట్‌లు కలిసి సాధించాలి: సీఎం రేవంత్‌రెడ్డి


**రాష్ట్రంలో భూముల విలువల పెంపునకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూముల రిజిస్ట్రేషన్ విలువకు, వాస్తవ విలువకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటోందని.. అందువల్ల భూముల మార్కెట్ విలువను సవరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 2021లో గత ప్రభుత్వం భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచిందని, అయినా ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు మధ్య భారీ తేడా అలాగే కొనసాగుతోందని అన్నారు.**

హైదరాబాద్, మే 16 : రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను సవరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్యపన్నులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల విలువ, స్టాంపు డ్యూటీ సవరణపై చర్చించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలో అన్నిచోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగినప్పటికీ, అదే స్థాయిలో రెవెన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని గుర్తించారు. చాలాచోట్ల భూముల మారెట్ విలువకు, వాస్తవ క్రయ, విక్రయాల రేట్లకు పొంతన లేకపోవడం ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. 2021లో అప్పటి ప్రభుత్వం భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచిందని చెప్పారు. ఇప్పటికీ చాలాచోట్ల భూముల మారెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉన్నదని తెలిపారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మారెట్ విలువను సవరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ధరల సవరణకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి? వ్యవసాయ భూములు, ఖాళీస్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలో.. వేటికి ఎంత సవరించాలి? అనేది శాస్త్రీయంగా నిర్ధారించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర రాబడి పెంపుతోపాటు స్థిరాస్తి, నిర్మాణరంగాన్ని ప్రోత్సహించేందుకు

(మిగతా 2వ పేజీలో)

## ఇక నిత్యం క్షేత్రస్థాయిలోనే..

### బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు



హైదరాబాద్: పార్లమెంటు ఎన్నికల ఫలితాల కోసం వేచి చూడకుండా ఇకపై నేతలు, పార్టీ యంత్రాంగం నిత్యం క్షేత్ర స్థాయిలోనే ఉండేలా కార్యాచరణ ఉంటుందని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు చె ఎా ్ర ం ం . రైతాంగంతో పాటు అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా పార్టీ కార్యక్రమా లు ఉంటాయని తెలిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థులు, కొందరు నేతలు గురువారం ఎర్రవల్లి నివా సంలో ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## దేశవ్యాప్తంగా అల్లర్లకు విపక్షాల కుట్రలు: ప్రధాని మోదీ

అజంగఢ్: పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, ఉత్తరప్రదేశ్ తోపాటు దేశవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మండిపడ్డారు. మీరు ఏం చేసుకుంటారో చేసు కోండి, ఈ చట్టాన్ని మాత్రం మీరు ఎప్పటికీ రద్దు చేయలేరు అని ప్రతిపక్షాలను ఉద్దేశించి తేల్చి చెప్పారు. గురువారం ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్, జాన్‌పూర్, బదోహీ, ప్రతాప్‌గఢ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ ప్రసంగించారు. సీఏఏ కింద కాందీశీకులకు భారత పౌరసత్వం కల్పించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, వీరంతా హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులేనని

(మిగతా 2వ పేజీలో)

# వరుణుడి ప్రతాపం.. నగరం ఆగమాగం

ఉప్పొంగిన నాలాలు.. మ్యాన్‌హోళ్లు

ఉదయ్‌నగర్‌లో
ధ్వంసమైన నాలా పైకప్పు

వరద తాకిడికి
కొట్టుకుపోయిన బైకులు

చెరువులను తలపించిన రహదారులు

విరిగిపడిన చెట్లు..
విద్యుత్ సరఫరాకు అంతరాయం

గంటల తరబడి ట్రాఫిక్ జామ్..
ప్రయాణికులకు నరకయాతన

జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదుల వెల్లువ

మరో రెండ్రోజులు
వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ

### హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన





## ఇండియా కూటమిలోనే ఉన్నాం... బెంగాల్లో మాత్రమే పొత్తులేదు: మమతా బెనర్జీ

ఇండియా కూటమిలో తమ పార్టీ భాగమేనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ వెల్లడించారు. కూటమి అధికారంలోకి వస్తే తాము బయటి నుంచి మద్దతిస్తామన్నారు. గురువారం హల్దియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ... బెంగాల్‌లో మాత్రమే కాంగ్రెస్, సీపీఐ(ఎం)తో తమకు పొత్తు లేదన్నారు. కానీ జాతీయస్థాయిలో కూటమిలో ఉన్నామని తెలిపారు. బెంగాల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలకు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. ఢిల్లీలో మాత్రం పొత్తు ఉంటుందని తెలిపారు. భారత్ కూటమిని స్థాపించిందే తాను అన్నారు. కూటమికి మద్దతిస్తూనే ఉంటానన్నారు. కూటమిలోనే ఉన్నామన్న మమతా బెనర్జీ

(మిగతా 2వ పేజీలో)

# రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుదాం



వీలుగా భూముల మారెట్ ధరల సవరణ జరగాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉన్నది? దీనిని తగ్గించాలా? పెంచాలా? అనేది కూడా అధ్యయనం చేయాలని ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటుచేయాలని ఆదేశించారు. ఇప్పటికే చాలాచోట్ల అద్దెభవనాల్లో కార్యాలయాలు కొనసాగుతున్నాయని, దీంతో రిజిస్ట్రేషన్లకు వచ్చేవారు చెట్ల కింద నిలబడాల్సి వస్తున్నదని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పబ్లిక్ యుటిలిటీ కోసం సేకరించిన స్థలాలను గుర్తించి, కొన్నిచోట్ల అధునాతనంగా మాడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సూచించారు.

**సమన్వయంతో పనిచేయండి**

గత ఏడాది ప్రభుత్వ ఖజానాకు వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలని సూచించారు. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠినచర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెంచేందుకు అధికారులు పకా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అవసరమైన సంసరణలు చేపట్టాలని, శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని, జీఎస్టీ వసూళ్లు పెంచేందుకు పకాగా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్, ఆడిటింగ్ జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నికచ్చిగా పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని హెచ్చరించారు. జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతికి తావు లేకుండా వ్యవహరించాలని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్‌లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎకువగా జరిగినా.. లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. సామాన్యులకు, చిన్నచిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని చెప్పారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# వరుణుడి ప్రతాపం.. నగరం ఆగమాగం

**ఉప్పొంగిన నాలాలు.. మ్యాన్‌హోళ్లు**

**ఉదయ్‌నగర్‌లో ధ్వంసమైన నాలా పైకప్పు**

**వరద తాకిడికి కొట్టుకుపోయిన బైకులు**

**చెరువులను తలపించిన రహదారులు**

**విరిగిపడిన చెట్లు..**
**విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**గంటల తరబడి ట్రాఫిక్ జామ్..**
**ప్రయాణికులకు నరకయాతన**

**జీహెచ్ఎంసీకి ఫిర్యాదుల వెల్లువ**

**మరో రెండ్రోజులు వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ**



నగరంపై వరణుడు విరుచుకుపడ్డాడు. గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. మ్యాన్‌హోళ్లు, నాలాలు పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వరదనీరు నిల్వగా..అనేక చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు గంటల తరబడి అవస్థలు పడ్డారు. బంజారాహిల్స్ రోడ్ నం. 11లోని ఉదయ్‌నగర్‌లో నాలా రిటైనింగ్ వాల్ కూలిపోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద తాకిడికి నాలా పూర్తిగా ధ్వంసమైంది. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ వెంటనే అత్యవసర బృందాలు, డీఆర్ఎఫ్ టీంలరె అక్కడికి తరలించి ప్రాణనష్టం లేకుండా సహాయక చర్యలు చేపట్టింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రాస్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఇంజినీర్ విభాగం అధికారులను అప్రమత్తం చేశారు. మలక్‌పేట ఆర్‌యూబీ వద్ద, కృష్ణనగర్, ముషీరాబాద్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో వరద తాకిడికి బైకులు కొట్టుకుపోయాయి. పలు చోట్ల వాహనాలు నీట మునిగాయి. కాలనీల్లో చెట్లు నెలకొరిగాయి. విరిగి పడిన చెట్ల కొమ్మలతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని, ఏదైన సమస్యలు తలెత్తితే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూం నంబర్ 040-2111 1111, 9000113667లో సంప్రదించాలని కమిషనర్ రోనాల్డ్ రాస్ ఈ సందర్భంగా సూచించారు.

**జీహెచ్ఎంసీకి ఫిర్యాదుల వెల్లువ**

ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో జీహెచ్ఎంసీ కంట్రోల్ రూంకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 82 ప్రాంతాల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. ఇందులో 18 చోట్ల చెట్లు, కొమ్మలు విరిగిపడటం, నాలా పైకప్పు ధ్వంసం కావడం, 63 ప్రాంతాల్లో నీరు నిలిచినట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో 65 ఫిర్యాదులకు పరిష్కారం చూపగా, 17 చోట్ల సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.

**సమన్వయ లోపం..**

పది రోజుల కిందట కురిసిన వర్షానికి వివిధ కారణాలతో ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 14 మంది బలయ్యారు. మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖలు అప్రమత్తంగా లేకపోవడంతోనే తీవ్రత పెరిగింది. ఆ రోజు జరిగిన ఘటనలతో పాఠాలు నేర్చుకోవాల్సిన ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు తిరిగి అదే నిద్రావస్థలో ఉన్నారు.గురువారం కురిసిన వర్షం నగారాన్ని అతలాకుతలం చేసింది. వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద సిబ్బంది ఉండటం వల్ల వాహనాలు వేగంగా అటు నుంచి వెళ్లేందుకు అవకాశముంటుంది. కానీ అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది కనిపించలేదు. అధికారుల సమన్వయ లోపం, నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారింది. దీంతో సికింద్రాబాద్, బంజారాహిల్స్, పంజాగుట్ట, బషీర్‌బాగ్, మలక్‌పేట, ఆసీఫ్‌నగర్, మెహిదీపట్నం తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం 5 గంటల వరకు వర్షం పడుతూనే ఉంది. అదే సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల సిబ్బంది ఇండ్లకు బయలుదేరడంతో అప్పటికే ట్రాఫిక్ రద్దీగా ఉండగా, ఆ తరువాత మరింత పెరిగింది. దీంతో ఎక్కడికక్కడే నగరంలో జంక్షన్లు జామ్ అయ్యాయి.

**చెట్లు విరిగిపడ్డాయి..**

హయత్‌నగర్, సంతోష్‌నగర్, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్, గుడి మల్కాపూర్, షేక్‌పేట, అసెంబ్లీ, కేబీఆర్ పార్కు, ఎన్టీఆర్ స్టేడియం, శిల్పారామం, గచ్చిబౌలి, మల్కాజిగిరి, మెట్టుగూడ తదితర చెట్లు విరిగిపడ్డాయి. డీఆర్ఎఫ్ బృందాలు చేరుకుని విరిగి పడిన కొమ్మలను, నెలకొరిగిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

**నీరు నిలిచి..**

ఉప్పల్, ఈసీఐఎల్, హయత్‌నగర్, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, రాజేంద్రనగర్, గుడిమల్కాపూర్, రాజ్‌భవన్, మెట్టుగూడ, కేబీఆర్ పార్కు తదితర ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు సహాయక చర్యలు చేపట్టి సాఫీగా నీరు వెళ్లేలా చేసి..ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించింది.

**అటు..ఇటు కదల్లేక..**

భారీ వర్షం.. ప్రయాణికులకు చుక్కలు చూపించింది. ట్రాఫిక్ పోలీసులకు ముందు చూపు లేకపోవడంతో నగరంలో ఎక్కడికక్కడే ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనదారులు తీవ్ర అవస్థలుపడ్డారు. ఎక్కడ వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయి..? వర్షం తీవ్రంగా ఉండటం వల్ల ఎక్కువగా ట్రాఫిక్ రద్దీ ఎక్కడ ఏర్పడుతుంది..? అక్కడ తీసుకోవాల్సిన చర్యలేమిటీ అనే విషయాలపై అటు అధికారులు కాని.. ఇటు సిబ్బంది కాని అప్రమత్తంగా లేకపోవడం వల్లే పరిస్థితులు చేయి దాటుతున్నాయనే విమర్శలొస్తున్నాయి. జీహెచ్ఎంసీతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన అవసరముంటుంది. అలా జరగకపోవడంతో గురువారం నగరంలో కురిసిన భారీ వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. చాదర్‌ఘాట్ రైల్వే బ్రిడ్జి కింద వాననీరు నిండిపోయింది. సుమారు అరగంటకుపైగా రెండువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీని ప్రభావం కిలోమీటర్లమేర పడటంతో నగరమంతా స్తంభించిపోయింది. దిల్‌సుఖ్‌నగర్, చార్మినార్, అబిడ్స్, నాంపల్లి, అంబర్‌పేట, సైదాబాద్ వైపు గంటల తరబడి ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద పోలీసులు నీటిని తొలగించారు. కొందరు అధికారులు బయటకు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. అయితే చాదర్‌ఘాట్, మలక్‌పేట, చార్మినార్, కోఠి, అంబర్‌పేట ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ భారీగా ఏర్పడినా.. అక్కడ అధికారులు ఎవరూ కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో రెండు మూడు గంటల పాటు ట్రాఫిక్‌లోనే వాహనదారులు నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుల్తాన్‌బజార్‌లో చెట్లు విరిగిపడటంతో పోలీసులు వాటిని తొలగించారు. అయితే చాలా చోట్ల ట్రాఫిక్ పోలీసులు సమస్య ఉత్పన్నమైన తరువాత కూడా వేగంగా చర్యలు తీసుకోకపోవడంతో సమస్య జఠిలంగా మారింది.



# 81.86 శాతం ఓటింగ్ జరగడం ఆనందం కలిగించింది

ఏపీలో జరిగిన సార్వత్రిక పోలింగ్ పై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు నమస్కారం అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఈ నెల 13న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మీరు చూపించిన ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు. సుస్థిర ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయినందుకు అభినందనలు. అత్యధికంగా 81.86 శాతం ఓటర్లు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించింది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు, అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అలాగే, ఎన్నికల ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా, పౌర సంఘాలు పోషించిన బాధ్యతాయుత పాత్రకు ధన్యవాదాలు" అంటూ పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇక నిత్యం క్షేత్రస్థాయిలోనే..

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ తీరుతెన్నులతో పాటు ఇతర అంశాలపై చర్చ జరిగింది. వరికి రూ.500 బోనస్, ధాన్యం కొనుగోలు అంశాలపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ చేపట్టిన నిర సన కార్యక్రమాలపై ఆరా తీశారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యవర్గాల ఏర్పాటు లాంటివి ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత చేపట్టే అవకాశమున్నట్టుగా సంకేతాలు ఇచ్చారు. జిల్లాల వారీగా శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, కిందిస్థాయి వరకు సోషల్ మీడియా విభాగం బలోపేతం తదితరాలకు సంబంధించిన కార్యాచరణపై త్వరలో స్పష్టత ఇస్తామన్నారు.

**'స్థానిక'సన్నద్ధత ప్రారంభించాలి**

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధతను కూడా ఇప్పటినుంచే ప్రారంభించాలని కేసీఆర్ భావిస్తున్నారు. త్వరలో తెలంగాణ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయమై దిశా నిర్దేశం చేయనున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న వారితో పాటు క్షేత్ర స్థాయిలో క్రియాశీలంగా పనిచేసే వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామని కేసీఆర్ పలు సందర్భాల్లో చెప్తూ వస్తున్నారు. పార్టీ కార్యవర్గాల ఏర్పాటులోనూ ఇలాంటి నేతలు, కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించేందుకు 113 బీసీ ఉప కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వం ముందు పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

# దేశవ్యాప్తంగా అల్లర్లకు విపక్షాల కుట్రలు: ప్రధాని మోదీ

చెప్పారు. మతం ఆధారంగా భారత్‌ను విడగొట్టడంతో వీరంతా బాధితులుగా మారి మన దేశానికి వచ్చారని, చాలాఏళ్లుగా ఇక్కడే కాందిశీకులుగా బతుకుతున్నారని తెలిపారు. ప్రాణభయంతో వలస వచ్చిన బాధితులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. "ఉత్తరప్రదేశ్‌లో గతంలో భయానక పరిస్థితులు ఉండేవి. పేలుళ్లకు పాల్పడిన ఉగ్రవాదులకు క్షమాభిక్ష ప్రసాదించి వదిలేసేవారు. ముష్కరులకు రాజకీయ ముసుగేసి కాపాడుతూ ఉండేవారు. దీనివల్ల ఉగ్రవాదం దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందింది. అయినా కొందరు విపక్ష నాయకుల ధోరణిలో మార్పు రావడం లేదు. ఉగ్రవాదం పట్ల సానుభూతి చూపుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మార్పు మొదలైంది.

## డబుల్ బెడ్ రూమ్ నూతన అధ్యక్షుడిగా గండి కోట..



ఎల్ బీ నగర్, వార్త మిర్రర్ : డబుల్ బెడ్ రూమ్ నూతన అధ్యక్షుడిగా గండి కోట భీమ రాజు గెలిచారు. మన్సూరాబాద్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లో మొత్తం 288 ఇండ్లు ఉండగా ప్రస్తుతం 201ఇండ్లు పూర్తి కాగా అందులో 191 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ముగ్గురు బరిలో నిలిచారు. 58ఓట్లు గుంజ బాలరా జుకు, 91ఓట్లు గండికోట భీమ రాజుకు,జగన్నాథం గంగయ్య కు 41ఓట్లు పోల య్యాయి. గతంలో అధ్యక్షుడు గా పనిచేసిన గండి కోట భీమ రాజు కు 91ఓట్లు పొలవగా 33ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. నూతన అధ్యక్షుడిగా గెలిచిన భీమా రాజు మాట్లాడుతూ గతంలో తాను చేసిన అబివృద్ది పనులే తనను గెలిపించాయని చెప్పారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఓడించడం కాయం

## ఓయు విద్యార్థి జేఏసీ నేత తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16 ... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రశ్నించె గొంతుకునంటు ఊకదంపుడు వార్తలు చదివిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నోరెందుకో మూగబోయిందని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ జెఏసి నాయకులు భారీ అశోక్ కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఓయూలో మాట్లాడుతూ జర్నలిజం ముసుగులో బహుజన వాదిని,నిరుద్యోగ పక్షపాతిని అని చెప్పుకుని తిరిగిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ఎనాడు విద్యార్థి,నిరుద్యోగుల పక్షాన కొట్లాడాలేదనేది అందరికి స్పష్టమైన విషయమే అన్నారు.ఊసరవెల్లి కూడ సిగ్గు పడేలా పచ్చి అవకాశవాదిలా మల్లన్న ఇన్నిరోజుల ప్రవర్తన విద్యార్థి మేధావులు గమనిస్తూనె ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని చెప్పిన మల్లన్న ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఎంత మంది ఉద్యమకారులను ఆదరించిదో చెప్పాలన్నారు.జీవోబి46 బాధితులను కాంగ్రెస్ పార్టి మోసం చేస్తుంటె ప్రశ్నించె గొంతుక ఎందుకు మూగపోయిందో చెప్పాలన్నారు.ప్రజా పాలన సామాజిక తెలంగాణ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన కులాలను మోసం చేస్తుంటె తన రాజకీయ పబ్బం గడంపుకోవడానికే కాంగ్రెస్ నుండి ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నారన్నారు.కాంగ్రెస్ పార్టి ఇప్పటికైన ఉద్యమకారులను గుర్తుంచి,సామాజిక న్యాయం చేయకపోతె రానున్న రోజుల్లో తమ నుండి అనేక ప్రతిఘటనలు ఏదుర్కోవల్సి వస్తుందన్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను కచ్చితంగా ఓడించి తీరుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు..



# ఇండియా కూటమిలోనే ఉన్నాం... బెంగాల్లో మాత్రమే పొత్తులేదు: మమతా బెనర్జీ

వ్యాఖ్యలపై బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి తీవ్రంగా స్పందించారు. మమతపై తమకు నమ్మకం లేదన్నారు. పొత్తు వీడటంతో పాటు ఇండియా కూటమి నుంచి పారిపోయారని విమర్శించారు. ఎన్నికల తర్వాత ఆమె బీజేపీ వైపు కూడా వెళ్లవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు.



## బడిబాట కార్యక్రమంలో కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మే 16. కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్రం ఆవిష్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 100% ఫలితాలు సాధించిన పాఠశాల లో అడ్మిషన్లపై మాజీ సర్పంచ్ గుగ్గిల్ల తుకారం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజం, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిల సురేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి గంగుల నరేశం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు  పవన్, ఉపాధ్యాయులు జనార్ధన్, కిషన్ ,రాజగోపాల్, యాదగిరి, మమత నారాయణ, మహేష్ పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ ఆపరేషన్ కు ఆర్థిక సహాయం

కాప్రా,వార్త మిర్రర్,మే16:రామాంతపూర్ డివిజన్ శ్రీ రామా కాలనీ నివాసి అయిన ఆటో డ్రైవర్ రమేష్ బైక్ ఆక్సిడెంట్ లో ప్రమాదానికి గురి అయ్యాడు.అతనికి చెయ్యి విరిగింది,ఆపరేషన్ చేయాలనీ డాక్టర్ తెలపగా ఆర్థిక పరిస్థితులు బాగోలేదని విషయం తెలిసిన వేంటనే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించారు.అరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని,డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ కి సంబంధించిన ఆపరేషన్ ఖర్చులను తానే చెల్లిస్తానని తెలిపారు.పెషెంట్ రమేష్ ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమము లో బిఅర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు,రామా సహాయం,శ్రీనివాస్ రెడ్డి,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## మానికేశ్వరీ నగర్ లో ఘనంగా ఈదమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట..

## శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

## అమ్మవార్లకు బోనం సమర్పించిన మహిళలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16...... తార్నాక డివిజన్, మాణికేశ్వర్ నగర్ లోని శ్రీరామ గండి కోట వడ్డెర సొసైటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు, శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయ విగ్రహ  ప్రతిష్ట ఉత్సవాలు గురువారం  ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలోని బొడ్రాయి కి మహిళలు  బోనాలను సమర్పించారు. అదేవిధంగా ఏడుగుల్ల దేవాలయం  అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షులు గండికోట కుమార్, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ సెక్రెటరీ జి. కిరణ్ ,సలహాదారులు జి.వెంకటేష్,జి. కుమార్ జి. యాదయ్య,జి.గిరి తోపాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.  ఉత్సవాలకు  జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్  మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు హాజరై బొడ్రాయికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. బస్తి ప్రజలందరూ అమ్మవార్ల దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు వారు తెలిపారు.



## యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని

## దర్శించుకుని  బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

యాదాద్రి వార్త మిర్ర ప్రతినిదియాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.అంతకుముందు ఆలయంలో ఆర్జిత పూజలు సుదర్శన నారసింహ హెూమంలో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన సమయంలో ఆయన వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నేతలు ఉన్నారు..

# కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల కార్యదర్శిగా  బండి సంపత్ నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్

### బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 16మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారంబెజ్జంకి గ్రామానికి చెందిన బండి సంపత్ ని బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించడం జరిగింది.ఈ యొక్క నియామక పత్రాన్నీ  ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్నీ అందజేశారు. అనంతరం బెజ్జంకి మండల  కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల కార్యదర్శిగా తనను నియమించినందుకు సంతోషిస్తున్నానని,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి మనసా,వాచ, కర్మణా, పూర్తిస్థాయిలో పార్టీ నియమాలకు లోబడి  ఉంటానని నా యొక్క నియామకానికి సహకరించినమానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి,నా నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి  మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుల నరసయ్య ఉప సర్పంచ్ బండి వేణు, టౌన్ ప్రెసిడెంట్ బండిపెల్లి రాజు, చెట్టి రాజు,పులి సంతోష్, జెల్లా ప్రభాకర్, బైర సంతోష్, సూరం తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 500 బోనస్ ఇవ్వాలి

### బిఆర్ఎస్ నాయకులు ధర్నా



సంస్థాన్ నారాయణపూర్ మే 16:( వార్త మిర్రర్)వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేసిన మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండల రైతులు...రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన  బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. బేషరతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం మద్దతు ధరపై రూ. 500/- బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనాలని డిమాండ్ చేశారు.   ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నర్రి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధ గొని శీను, బోద రాజు, తెలంగాణ బిక్షం,వీరమల్ల జంగయ్య, లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, నాయకులు సుర్వి యాదయ్య, పాండురంగ నాయక్, శ్రీరాముల నరసింహ, జక్కడి యదిరెడ్డి, నలపరాజు స్వామి, నలపరాజు రమేష్, ఉప్పల శ్రీను, వడ్డేపల్లి రాములు రాసాల వెంకటేష్, బొమ్మగోని రమేష్, చంద్రశేఖర్, శ్రీను పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



మిర్యాలగూడ, మే 16 :- (వార్త మిర్రర్) బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ పిలుపు మేరకు రాష్ట్రంలో పంట బోనస్ రైతులకిచ్చే విధంగా రేవంత్ కు బుద్ధినివ్వాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని గురువారం బిఆర్ఎస్ శ్రేణులు సమర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెల్లి సాగర్ రోడ్డుపై ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం విలేఖరులతో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డీ మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పచ్చి అబద్ధాలు, మోసాలని అర్థమయ్యిందని ఆరోపించారు. అధికారంలోకి రాగానే 2లక్షలు ఋణ మాఫీ అన్నారు, నేడు ఆగష్టు 15 అని అంటున్నారని విమర్శించారు. రైతుభరోసా, రైతు భీమా, పంట నష్టం రానే లేదన్నారు. రైతు ఉత్పత్తులకు పంట బోనస్ 500 రూపాయలని నేడు సన్నబియ్యానికంటున్నారని ఆరోపించారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆయన అన్నారు. పైగా తెలంగాణ ఉద్యమ నేత మాజీ సిఎం కేసిఆర్ పై దిగజారి విమర్శలు, అప్రజాస్వామిక భాష వాడుతున్నారని మానుకోవాలని లేకుంటే ప్రజలు తగు రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ డి.నారాయణరెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండీ. మోహ్సిన్అలీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ది.చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ చైర్మన్ యెదవెల్లి శ్రీనివాస్ రెడ్డి, దామరచర్ల జడ్పిటీసీ లలిత హాతిరం, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు నమిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ. ఇలియాస్, నాయకులు పి.లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.

## భువనగిరిలో విజయం మనదే ఇదే

## స్ఫూర్తితో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

### నారాయణపూర్ మండల బిజెపి అధ్యక్షులు: సుర్వి రాజు గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిపార్లమెంటు ఎన్నికల్లో ఏ విధంగానైతే బిజెపి గెలుపు కోసం కృషి చేశారో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు బిజెపి శ్రేణులు అదేవిధంగా కృషి చేయాలి అన్నారు. సుర్వి రాజు గౌడ్ పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు పార్టీ కార్యకర్తలు గత 2 నెలల నుండి అహర్నిశలు కష్టపడి, శక్తి వంచన లేకుండా పనిచేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు, ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో కార్యకర్తలు బిజెపి నుండి పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలుపు కొరకు ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలని కోరారు సంస్థాన్ నారాయణపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్



## మృతి చెందిన సికీలమెట్ల సత్తయ్య కుటుంబ

## సభ్యులను పరామర్శించిన : మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

## వృత్తిని కుటుంబానికి 10.000/ రూపాయల ఆర్థిక సహాయం

## అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన శికిలమెట్ల సత్తయ్య  ఇటీవల అనారోగ్యంతో మరణించగా.నేడు వారి పంచదిన కర్మ(ఐదవదినం)కు హాజరై కీ.శే సత్తయ్య చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, కర్నె ప్రభాకర్ సహకారంతో మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి చేతుల మీదుగా 10,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి యాదయ్య గౌడ్, వెలుతురు రిపోర్టర్ శికిలమెట్ల ప్రభాకర్, తెలంగాణ బిక్షం,  పాశం కృష్ణ, కొండూరి ముత్యాలు, రసాల వెంకటేష్ సాగర్, బద్దం యాదయ్య, కొండూరి ఎంకులు, బాకారం నాగరాజ్ సాగర్, చిలువేరు శంకర్ , తదితరులు పాల్గొన్నారు



## తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు అందరూ అండగా ఉండాలి

### తీన్మార్ మల్లన్న కె మొదటి ప్రాధాన్యత ఓటు

### కాంగ్రెస్ నాయకులు గంట కృష్ణ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు అందరూ అండగా ఉండాలని తెలిపారు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఏవిధంగానైతే కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా తీన్మార్ మల్లన్న విజయం కోసం అదే విధంగా కృషి చేయాలని కోరారు, ప్రతి కార్యకర్త ప్రతి ఒక్క పట్టభద్రుని కలిసి అతని పూర్తి మద్దతు తీన్మార్ మల్లన్న కోసం, మొదటి ప్రాధాన్యత ఓటును వేసే విధంగా అభ్యర్థించాలని తెలిపారు కాంగ్రెస్ నాయకులు, గంట కృష్ణ సాగర్



## హాకీ శిక్షణా కేంద్రంలో పండ్లు పంపిణీ

చిట్యాల వార్తా మిర్రర్:నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న. ఉరుమడ్ల గ్రామం లో  తెలంగాణ క్రీడ ప్రాంగణం లో తెలంగాణ రాష్ట్ర క్రీడల యువజన సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి  ఉచిత హాకీ శిక్షణ శిబిరంలో లో విధ్యరులకు మాజీ వార్డు నెంబర్ ఉయ్యాల లింగ స్వామి పండ్లు  బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణ ద్వారా విద్యార్థులకు మానసిక  మరియు శారీరక ఆరోగ్యం కలుగుతుందని మన జాతీయ క్రీడ అయిన హాకీ శిక్షణ నేర్చుకోవటం ఎంత సంతోష కరమని క్రీడల వల్ల  భవిష్యత్తులో  ఎన్నో అవకాశాలు  అందుకోవచ్చుని తెలియజేశారు .  ఈ కార్యక్రమంలో  హాకీ సీనియర్ క్రీడాకారుడు హాకీ కోచ్  గంగపురం రాము  కొత్త లింగ స్వామి , యద్ధనపూరీ సంతోష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ,



## ప్రమాదవశాత్తు గాయపడ్డ అనిల్ సగర ను పరామర్శించిన రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు : ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర మహిళా సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బైన మేనక సగర భర్త అనిల్ సగర, రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ,జిల్లా సగర సంఘం నాయకులు గురువారం పరామర్శించారు. శేఖర్ సాగర మాట్లాడుతూ విశ్రాంతి తీసుకుని మెడిసిన్ వాడాలని త్వరగా కోలుకోవాలని తెలిపారు, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లోని వారి నివాసంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ,రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య సగర, జిల్లా కోశాధికారి రఘుపతి సగర, రాష్ట్ర నాయకులు బంగారి ఆంజనేయులు సగర, సోమ హరిప్రసాద్ సగర, మార్క రుద్రయ్య సగర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సోమ రాజశేఖర్ సగర ,తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవ తం చేయండి

మందమర్రి మే16: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని యజ్ఞాచార్య గోవర్ధనగిరి అనంత ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో బ్రహ్మోత్సవాలు మే 16 నుండి మే 23 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మే 19న శ్రీ శ్రీనివాస కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 18 మే 18న సాయంకాలం పట్టణంలోని ఎల్లందు క్లబ్ లోని సింగరేణి ఏరియా జిఎం దంపతులు అయితు సవితా- మనోహర్ ల నివాసం నుండి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 16 నుండి మే 23 వరకు ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, యజ్ఞాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.




## ఆదివాసులపై కొనసాగుతున్న అటవీశాఖ అధికారుల దాడులు

మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి ఆదివాసులపై అటవీ శాఖ అధికారుల దాడులు కొనసాగుతున్నాయని, మరో సారి అటవీ శాఖ అధికారులు ఆదివాసీలపై దౌర్జన్యం చేసి, అక్రమ కేసులు నమోదు చేసి, కిడ్నాప్ చేశారని సిపిఎం పార్టీ జన్నారం మండల కమిటీ సభ్యులు కొండగొర్ల లింగన్న ఆరోపించారు. జిల్లాలోని జన్నారం పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జన్నారం మండలంలోని తపాల్ పూర్ గ్రామానికి చెందిన కొలాం తెగకు చెందిన ఆదివాసి గిరిజనుడు ఆత్రం రాజు ను తాళ్లపేట రేంజ్ కు సంబంధించిన అటవీ శాఖ అధికారులు గురువారం మామిడి తోటలో కాపలాదారుడిగా పనిచేస్తున్న రాజు ను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. కనీసం కుటుంబ సభ్యులకు సైతం రాజును ఎక్కడ ఉంచారో తెలియదని, సెల్ ఫోన్ సైతం చేయడం లాక్కున్నారన్నారు. ఐటిడిఏ నుంచి ఆదివాసీలకు వచ్చిన ఇండ్లను అటవీ శాఖ అధికారులు కట్టుకొనివ్వడం లేదని ఆరోపించారు. ఆదివాసీలపై అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు రోజు రోజుకి శృతి మించి పోతున్నాయన్నారు. అటవీ శాఖ అధికారులు నిర్బంధించిన ఆత్రం రాజును వెంటనే వదిలివేసి, అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, నాయకులు ఏ లక్ష్మణ్, ఆత్రం సుధాకర్, టేకం రమేష్, ఆత్రం సుధాకర్ లు పాల్గొన్నారు.




## డెంగ్యూ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి సురక్షితమైన రేపటి కోసం డెంగ్యూ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్ సూచించారు. ప్రపంచ జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం తోపాటు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో, డెంగ్యూ వ్యాధి అవగాహన ర్యాలీ లు, కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు బోదకాలు వ్యాధులు వ్యాధిగ్రస్తుల నుండి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తాయని వివరించారు. దోమలను నిర్మూలించి, దోమ కాటు నుండి రక్షణ పొందాలని సూచించారు. దోమలు మూతలు లేని నీటి నిల్వలపై మాత్రమే గుడ్లు పెడతాయని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి, వాటిని తొలగించాలని, అదేవిధంగా పనికిరాని పాత్రలు, టైర్లు, బకెట్లు, కొబ్బరి బొండాలు వంటివి ఇంటి పరిసరాల్లో లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతిరోజూ పొడి దినం పాటించి, నీటి నిలువలను శుభ్రపరిచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వల్ల వస్తుందని, ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్రమైన తలనొప్పి, జ్వరం లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్,ఎంఎల్హెచ్‌పి స్పందన, స్టాఫ్ నర్సులు రేవతి, ఫార్మసిస్ట్ స్రవంతి, ఓపి ఏఎన్ఎం మంజుశ్రీ, హెల్త్ అసిస్టెంట్ కుమార్, రాము, లక్ష్మి, లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



నిడమానూరు మే 16 వార్త మిర్రర్ : ఈనెల 19 20 తేదీలలో హైదరాబాదులో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య లు కోరారు. గురువారం మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం? 10000 /రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచి ఇవ్వాలని, అనేక సమస్యలతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. ముందుగానే అప్పులు తెచ్చి సరుకులు కొని నెల అంతా వంట చేసే విద్యార్థులకు మెనూ ప్రకారం కమ్మని వంట పెడుతున్నారని, సక్రమంగా బిల్లులు రాక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం చొరవ తీసుకొని కచ్చితంగా ప్రతినెలా ఐదో తారీకు లోపల బిల్లులు చెల్లించేలా చూడాలని వారు కోరారు. కార్మికులకు ప్రమాద బీమా లేదని, వంట సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారని వారికి బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బ్యాంకు ద్వారా పూచికత్తులేని రుణాలు అందించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి, వారికి డ్రెస్ కోడ్ ఇవ్వాలని, సామాజిక భద్రతతో పాటు, గుర్తింపు కార్డులు మంజూరు చేసి అధికారుల ఒత్తిడిలను అరికట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలలో మెనుకు తగ్గట్టుగా పాత్రలు లేవని బడ్జెట్లో సక్రమంగా నిధులు విడుదల చేసి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని వారుకోరారు. ఎప్పుడో పథకం ప్రారంభంలో వచ్చిన వంట పాత్రలని ఇంకా కొనసాగిస్తున్నారని, పాత్రల కొనుగోలుకు, ప్రభుత్వం ఇచ్చిన మేనుకు, పెరుగుతున్న ధరలకు వచ్చే బడ్జెట్ కు పొంతన లేకుండా పోయిందని, పాఠశాలలో ఉపాధ్యాయుల వేధింపులు ఎక్కువయ్యాయని వారు పేర్కొన్నారు. వంటకు సరిపడా అన్ని రకాల వస్తువులను సరుకులను ప్రభుత్వమే సరఫరా చేసి, కార్మికులకు కనీస వేతనం ?26000/ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం కార్మికుల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు గా ఊటుకూరు వెంకటమ్మ, కందుల సైదమ్మ, కోశాధికారిగా ఒట్టుకోటి అంజమ్మలిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. , లిమధ్యాహ్న భోజన కార్మికుల మండల కమిటీ సభ్యులుగా పెరిక జగదాంబ, సైదమ్మ, సుజాత, ఈదమ్మ, ఎల్లమ్మ, యాదగిరి, ప్రమీల, సునీత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -రైతులకు అండగా కెసిఆర్

### -బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్

### -రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా నిరసన



మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి వరి ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు కేవలం సన్నవడ్ల కు మాత్రమే బోనస్ ప్రకటించి, రైతులను మరోసారి వంచిన్చిందని బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రైతాంగానికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, అనంతరం రోడ్డుపై బైఠాయించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి వడ్ల గింజను తామే కొంటామని, క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి మరోసారి ఘరానా మోసానికి తెర తీశారని ఆరోపించారు. కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని, దొడ్డు వడ్లకు బోనస్ లేదని రైతులను నిరాశకు గురిచేసి, వారికి అన్యాయం చేసే దిశగా నిర్ణయం తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా, అన్ని హామీలు నెరవేర్చామని పూటకో మాట మాట్లాడుతూ, అబద్ధాలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేసే విధంగా మాట్లాడుతూ, ఐదు నెలల కాలం వెళ్లదీస్తున్న సంగతి ప్రజలకు అర్థమైందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రైతులకు 15వేల రూపాయలు రైతుబంధు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు ఎకరాలకు మాత్రమే రైతు బంధు 10వేల రూపాయలు ఇచ్చి, టీవీ షోలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి, వంద ఎకరాలు రైతులకు సైతం రైతుబంధు ఇచ్చానని చెబుతున్న అబద్ధపు ప్రచారాన్ని ఆయన తప్పుపట్టారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని, డిసెంబర్ 9,2023న రుణమాఫీ చేస్తానని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని ఆరోపించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలిస్తే, అన్ని పథకాలు అమలౌతాయని చెప్పినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణమని హామీ ఇచ్చి కేవలం ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ బస్సులలో మాత్రమే ఉచిత ప్రయాణ సదుపాయం మహిళలకు కల్పించి, వారిని అవమానపరిచారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అన్ని బస్సులలో వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడి, రైతులకు న్యాయం జరిగేంత వరకు కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కౌన్సిల్ పేరుతో దాడులు సరికావు

### -ఆర్ఎంపీ, పిఎంపీ లు మనో నిబ్బరాన్ని కోల్పోవద్దు

### -టీఎస్ఎంసీ దాడులు ఆపకపోతే ఆందోళనలు ఉధృతం



–తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్

మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి గత వారం రోజులుగా జిల్లాలో గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పిఎంపి లపై తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్(టిఎస్ఎంసి) పేరుతో దాడులు కొనసాగుతున్నాయని, ఇది సరైనది కాదని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తూ, ఎన్నో ఏళ్లుగా సేవలు చేస్తున్న ఆర్ఎంపి, పిఎంపీ ల వైద్యశాలలకు మెడికల్ కౌన్సిల్ పేరుతో అధికారులు వెళ్లి, వారిని అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. మెడికల్ కౌన్సిల్ పేరుతో జరుగుతున్న దాడులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లు చొరవ తీసుకొని, వెంటనే దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరపున దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2009లో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిఓ నెంబర్ 1273 తీసుకువచ్చి, ఆర్ఎంపి పిఎంపీ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సర్టిఫికెట్లు ఇచ్చే తరుణంలో అనుకోని పరిణామాలు చోటు చేసుకోవడంతో ఆకార్యక్రమం అర్థాంతరంగా నిలిచిపోయిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఆర్ఎంపి, పిఎంపి లకు శిక్షణ ఇచ్చి, గుర్తింపు అందిస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో సైతం ఈ అంశాన్ని పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిఓ నెంబర్ 428 ను తీసుకువచ్చి, శిక్షణ కార్యక్రమాన్ని సైతం ప్రారంభించి, అనంతరం అర్థాంతరంగా కార్యక్రమాన్ని నిలిపివేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో గెలవకముందు కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాలను పొందుపరిచి, ఆరు మాసాల్లో ఆర్ఎంపీ, పిఎంపీ లకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు ఇస్తామని ఒకవైపు చెబుతూనే, మరోవైపు మెడికల్ కౌన్సిల్ పేరుతో దాడులు నిర్వహించడం సరైనది కాదన్నారు. ఎక్కడైనా చెదురు మోదురు సంఘటనలు జరిగితే వాటిపై తనిఖీలు చేయాలి కానీ, మూకుమ్మడిగా దాడులు చేసి, ఆర్ఎంపీ, పీఎంపీ ల గొంతు కోయ వద్దని కోరారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అందరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా గెలుపొందారని, శిక్షణ ఇచ్చి, గుర్తింపు ఇస్తామని వారి పార్టీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్ఎంపి, పిఎంపీ లకు శిక్షణ ఇచ్చి, గుర్తింపు పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలు మనో నిబ్బరాన్ని కోల్పోవద్దని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీ, పీఎంపీ లు సైతం పరిధికి మించి వైద్యం చేయవద్దని, దాడులకు భయపడి ఏ ఒక్క వైద్యశాలను మూసివేయొద్దని, పరిధిలో మాత్రమే ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. దాడులు ఇదేవిధంగా కొనసాగించితే ఈ అంశాలపై ప్రజలను మేలుకొలపాలని, ప్రభుత్వం వైద్యం చేసే తమ చేతులు కట్టి వేస్తుందని, ప్రజలకు వివరించి, వారు చైతన్యవంతులు చేస్తే వారే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతారని తెలిపారు. ఆర్ఎంపి, పీఎంపీ లకు మద్దతుగా ప్రజాపోరాటానికి దారి తీస్తే, అప్పుడు జరిగే అటువంటి సంఘటనలకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ వైద్యాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ఎంపి, పిఎంపీ ల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించామని గుర్తుచేశారు. ఈ దాడులకు వ్యతిరేకంగా అవసరమైతే రాష్ట్ర రాజధాని వేదికగా పోరాటాల నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగు రవీందర్, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గంప గోవర్ధన్, ఆకోజు రమణాచారి, సిహెచ్ పోశం, ప్రకాష్ రావు, వడ్డాల సత్యనారాయణ, అజీజ్, లక్ష్మణ్, మంతెన రమేష్ లు పాల్గొన్నారు.

## గుణ ఆరోపణలు అవాస్తవం

### ,-దళితులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుణ

### -చట్ట ప్రకారం గుణ ఆగడాలను అరికడతాం

### -భూ వ్యవహారంలో ఎమ్మెల్యేకు సంబంధం లేదు



మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి ఇతరుల భూమిని కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నామని తమపై న్యాయవాది, బిఆర్ఎస్ నాయకులు ఎంవి గుణ చేసిన ఆరోపణలు అవాస్తమని జుమ్మిడి విశ్వనాథం, నేతకాని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేంకుమార్ లు తెలిపారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సర్వేనెంబర్ 146/57 లో గల భూమి తమకు సంబంధించినదని, కానీ మాకు సంబంధం లేని సర్వే నెంబర్ 146/63 లో గల భూమిలో తాము నిర్మాణాలు చేపడుతున్నామని విలేకరుల సమావేశాలు పెట్టి, ఎంవి గుణ తమల్ని అబాసపాలు చేస్తూ, అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. అసలు ఆ భూమికి తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ భూమి దుర్గమ్మ అనే మహిళకు సంబంధించిందని, వారు ఏదైతే అడుగుతున్నారో ఒక్కసారి సర్వేయర్ ను తీసుకువచ్చి సరైన భూమిని నిర్ధారణ చేసుకొని, అతర్వాత ఆరోపణలు చేయాలని సూచించారు. అదేవిధంగా తమ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నామని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆ భూమి వ్యవహారంలో ఎమ్మెల్యే వివేక్ కు ఎలాంటి సంబంధం లేదని, ఆయన ఎమ్మెల్యే గా గెలుపొంది కనీసం 6 మాసాలు సైతం గడవలేదని, అనవసరపు విషయంలో ఎమ్మెల్యే పేరు తీసుకురావడం సరైనది కాదని సూచించారు. ఈ భూ వ్యవహారంలో ఎంవి గుణ తనకు 20 లక్షల రూపాయలు లేదా 10 గుంటల భూమి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా అంతడపుల నాగరాజు, బండి సదానందం ల పేర్లు చెబుతూ, మమ్మల్ని బెదిరిస్తున్నారన్నారు. మందమర్రిలో 1/70అక్ట్ అమలులో ఉండగా తాము ఒక్కరమే నిర్మాణాలు చేపట్టామని, పట్టణంలో నిర్మించిన నిర్మాణాలకు పర్మిషన్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఎంవి గుణ ఈవిధంగా దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు సైతం మమ్మల్ని వేధిస్తున్నారన్నారు. గౌరవమైన న్యాయవాది వృత్తిలో ఉండి, న్యాయాన్ని కాపాడవలసిన వ్యక్తులే ఇలాంటి అరాచకాలు పాల్పడం సరైనది కాదని, మరోసారి తమ జోలికి వస్తే ఊరుకునేది లేదని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగిడి బాలకృష్ణ, జుమ్మిడి శంకర్, ఆగిడి రజిత, పగిడి రాము, పగిడి కమల, పోశం, నారాయణ, వంశీ లు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని, అన్ని రక్తపు గ్రూపులలో నిల్వలు లేవని తలసీమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవికాలం కళాశాల విద్యార్థులు సెలవులు ఉండటం, పట్టణంలోని యువకులు ఊర్లకు వెళ్లడం, వేసవికాలం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం, రక్తం ఇవ్వడానికి యువకులు ముందుకు రాకపోవడం, రక్తదాన శిబిరాలు నిర్వహించకపోవడం, లోక్సభ ఎన్నికలు నేపథ్యంలో యువకులంతా ప్రచారాలకు పరిమితం కావడం తదితర కారణాలతో రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రాకపోవడంతో రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలు తగ్గుతూ వస్తున్నాయని తెలిపారు. దీంతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు మృత్యువుతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాలకు , కిడ్నీ డయాలసిస్, అత్యవసర ఆపరేషన్లకు, రక్తహీనత కలవారికి, ప్రభుత్వాసుపత్రిలో రక్తం అవసరం ఉన్న ప్రతి రోగికి, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఎటువంటి రుసుము తీసుకోకుండా ఉచితంగా రక్తాన్ని అందజేస్తుందని తెలిపారు. పట్టణంలో ఏ బ్లడ్ బ్యాంక్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా రక్త అందజేయడం లేదన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ పాలన అధికారులు, జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులు, పోలీస్ శాఖ అధికారులు ముందుకు వచ్చి, రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారి కోసం రక్త దాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. జిల్లాలోని యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రక్తదానం చేసి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణ బిక్ష పెట్టాలన్నారు.




# దోమల నిర్మూలన తోనే డెంగ్యూ నివారణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16దోమల నిర్మూలన తోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని వడ్డేలింగాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్ అన్నారు.. రాయికల్ మండలం లోని వడ్డే లింగపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.. డెంగ్యూ వ్యాధి రాకుండా పరిసరాలను, ఇంటి ఆరుబయట నీరు నిలవకుండా చూసుకోవాలని, చెత్తను ఆరు బయట పారవేయకుండా కుండీలలో వేయాలని సూచించారు.. పాత సామాన్లు కూలర్లు ఫ్రిజ్లలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని, మురుగు గుంటలలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రమీల, సూపర్వైజర్ శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, నర్సింగ్ ఆఫీసర్స్ మౌనిక, స్వాతి, ఫార్మసిస్టు దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, బ్రీడింగ్ చెక్కర్ లవ కుమార్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్లో అనుమతిలేని భారి షెడ్ ను కూల్చివేసిన సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మే 16.....లాలాపేట్ లో అనుమతిలేని భారి షెడ్ ను గురువారం సికింద్రా బాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. లాలా పేట్మ్ థియేటర్ ప్రక్కరోడ్డులో ఓ వ్యక్తి జిహెచ్ఎంసీ అనుమతి లేకుండా భారీ షెడ్ ను నిర్మించాడు. దీంతో స్థానికులు ఫిర్యాదులు చేయడంతో ఎట్టకేలకు కూల్చి వేశారు. షెడ్ను కేవలం ఒక వైపు తూతూ మంత్రంగా కూల్చివేశారని స్థానికులు అధికారులపై ఆరోపిస్తున్నారు. నాలుగు వైపుల ఉన్న షెడ్ను కేవలం ఒక ప్రక్కమాత్రమే తూతూ మంత్రంగా కూల్చివేయ డమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ కూల్చివేతల్లో ఏసీపీ రజిత, సెక్షన్ ఆఫీసర్ సరిత, నాక్ ఇంజనీర్ ప్రకాష్, సిబ్బంది ఆంజనేయులు, చందు, నాగయ్య పాల్గొన్నారు.





# అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంప్ స్వాధీనం

మిర్యాలగూడ, మే 16:- (వార్త మిర్రర్) నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడి మైనింగ్ యాకూబ్ నల్గొండ సమాచారంతో గురువారం మిర్యాలగూడ ఆర్డిఓ జి.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను గురువారం స్వాధీనం చేశారు. తక్కెల్లపాడు గ్రామంలో ఇళ్ల ముందు, శివారు భూముల వద్ద160 ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుక నిల్వ ఉంచడంతో ఆర్డిఓ జి.శ్రీనివాస్ రావు, మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు ఇసుక నిల్వలపై విచారణ జరిపారు. గ్రామస్తులు, గ్రామ ప్రజలు, రైతులు ఏ ఒక్కరు కూడా ముందుకు వచ్చి ఇసుక నిల్వ పై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇసుకను సీజ్ చేసి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ కు అప్పగించారు. ఏడి మైనింగ్ యాకూబ్ ఆధ్వర్యంలో విచారణ జరిపి తదుపరి ఇసుకను, ప్రభుత్వ భవన నిర్మాణానికి గానీ, బహిరంగ వేలం వేయనున్నట్లుఅధికారులు తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ కె.సురేష్, ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





దేవరకొండ మే 16 వార్త మిర్రర్ :ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న గెలిపించాలని దేవరకొండ బాలు నాయక్ కోరారు. గురువారం నాడు దేవరకొండలి పట్టణ కేంద్రంలోని పీపీఆర్ కన్వెన్షన్ హాల్లో వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీఅభ్యర్థి తీన్మార్ మల్లన్న తో పాటు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, డిసిసి అధ్యక్షులు శంకర నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని, ఆయన అన్నారు.బీజేపీ ప్రభుత్వం వల్ల దళిత, గిరిజనులు, బలహీన వర్గాల హక్కులు, వారికి రావాల్సిన వాటా కూడా నష్టపోయే ప్రమాదం కనిపిస్తోంది అని ఆయన అన్నారు.ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు బీజేపీ ఆత్రుతతో అవకాశం కోసం ఎదురు చూస్తోంది అని దళిత, గిరిజన, బహుజనులకు దేశంలో అషామాషీగా రిజర్వేషన్లు రాలేదు అని బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ నాయకులు అమలు చేయడం వల్లే రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి అని ఆయన పేర్కొన్నారు.దళిత, గిరిజన, బహుజనల్లో మార్పు అంటూ వచ్చిందంటే అది రిజర్వేషన్ల వల్లనే అని విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో అట్టడుగు వర్గాలకు అవకాశాలు దక్కింది అంటే రిజర్వేషన్ల వల్లనే అని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యతతో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని ఆయన అన్నారు. అనంతరం పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నాశనం చేయాలని బీజేపీ కుట్రరాజ్యాంగాన్ని నాశనం చేసి గిరిజనులు, దళితులు,వెనుకబడిన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కోరుకుంటుంది అని ఆయన ఆరోపించారు.బీజేపీ గెలిస్తే ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటీకరించడం ఖాయం అని ఆయన అన్నారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నికల అత్యంత కీలకమైనవి అని ఆయన అన్నారు.పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన వరి ధాన్యంను వెంటనే కొనాలి

## వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్

## ఓట్లు పడగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది

## మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ మే 16 వార్త మిర్రర్ :రైతులు పండించిన వరి ధాన్యంను వెంటనే కొనాలని.. వడ్లకు రూ.500 ల బోనస్ ఇవ్వాలని అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణములో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ......పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం, దగా చేయడమే అని ఆయన అన్నారు.రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది అని ఆయన ప్రశ్నించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించింది అని తెలిపారు.ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు.రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసంఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పెడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రెగటి మల్లికార్జున్ రెడ్డి,ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, రమావత్ దస్రు నాయక్, లోకసాని తిరుపతయ్య, గాజుల ఆంజనేయులు, నట్వ గిరిధర్, కేసని లింగా రెడ్డి,బొయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాల్లయ్య, నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్, కేతవత్ శంకర్,జర్పుల లోక్య నాయక్, రమావత్ తులిసిరము, వింజమూరి రవి, దండేకర్ ప్రసాద్, పొట్ట మదు, నల్లగసు సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్, హనుమకొండ జిల్లాల సమావేశాలకు హాజరైన

## తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సగర హనుమకొండ జిల్లా సగర సంఘం కార్యవర్గ సమావేశం లో పాల్గొని జిల్లా కార్యవర్గంలో పలు అంశాలపై చర్చించారు జూన్ 30వ తేదీన జిల్లా సర్వసభ్య సమావేశం నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక ఉంటుందని, రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ తెలిపారు, జిల్లా ఎన్నికల నిర్వహణ విషయమై సుదీర్ఘంగా జిల్లా కార్యవర్గంలో చర్చించారు సజావుగా జిల్లా కార్యవర్గం ఎన్నిక పూర్తయ్యే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు సూచించారు, మహబూబాబాద్ జిల్లా సగర సంఘం కార్యవర్గ సమావేశంలో పాల్గొని, జిల్లా కార్యవర్గం ఎన్నికలు నూతన పాలకమండలి ఏర్పాటుపై చర్చించారు త్వరలోనే తేదీ నిర్ణయించి జిల్లా నూతన పాలకమండలి ఏర్పాటు సమావేశం నిర్వహిస్తామని తెలిపారు, రాష్ట్రంలో జనగణన పూర్తిచేసిన జిల్లాలలో మహబూబాబాద్ ముందు ఉండడం అభినందనీయమని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా ముందడుగు వేసేందుకు జిల్లా కార్యవర్గం వ్యూహరచన చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బంగారి ఆంజనేయులు సగర, మార్క రుద్రయ్య సగర, సోమ హరిప్రసాద్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య సగర, జిల్లా కోశాధికారి రఘుపతి సగర, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సోమ రాజశేఖర సగర, పాల్గొన్నారు హనుమకొండ సమావేశంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బంగారు ఆంజనేయులు సగర, జిల్లా అధ్యక్షులు పుట్టపల్లి సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి వేముల రమేష్ సగర, జిల్లా గౌరవ అధ్యక్షులు పోలంపల్లి మల్లేశం సగర, జిల్లా ధర్మకర్తల మండలి అధ్యక్షులు సీత కమలాకర్ రావు సగర, కోశాధికారి గుజ్జురి అరుణ్ కుమార్ సగర, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సీత రాజ్ కుమార్ సగర, సీత శ్యామల సగర, కోశాధికారి కురుమిళ్ళ రుద్రమదేవి సగర, జిల్లా సంఘం నాయకులు మంగ నూరి రఘు సగర తదితరులు పాల్గొన్నారు



# మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 24,211 మంది పట్టభద్రులు, 28 పోలింగ్ కేంద్రాలు

మిర్యాలగూడ మే 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గాల్లో సుమారు 24,211 మంది పట్టభద్రుల ఓటర్లున్నారని స్థానిక ఆర్డీఓ జి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఈ నెల 27న జరిగే పోలింగ్లో పాల్గొనేందుకు ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరిలో పురుషులు 15,768 మంది, మహిళా ఓటర్లున్నారని ఆయన అన్నారు. డివిజన్ పరిధిలో 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మాధులపల్లి మండలంలో 2, వేములపల్లిలో 1, మిర్యాలగూడ పట్టణం, మండలం లో 13, దామరచర్లలో 2, అడవిదేవులపల్లిలో 1, నిడమానూరులో 2, త్రిపురారం లో2, తిరుమలగిరి సాగర్ లో 1, హాలియాలో 2, పెద్దవూరలో 1 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.




# ఈ నెల 24, 25న ఎంసిపిఐయు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

మిర్యాలగూడ, మే 16:-( వార్త మిర్రర్) ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంసిపిఐయు సమావేశం ఆశీర్వాదం అధ్యక్షతన గురువారం యాద్గార్ పల్లిలో జరిగిన సమావేశంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జి వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ పార్టీ నిర్మాణం భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరుతూ ఈ నెల 24, 25న ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర క్లాసులను యాద్గార్ పల్లిలోని నిర్వహిస్తున్నామని ఈ క్లాసులు విజయవంతం చేయుటకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు జిల్లా సహాయ కార్యదర్శిగా పోతుగంటి కాశి పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల బాధ్యతలు పార్టీ భవిష్యత్తు కోసం జిల్లా కార్యదర్శి సైదక్కకు పోతుగంటి కాశి జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాలని వెంకన్న ప్రకటించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టన్న సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్కె.నజీర్ నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ చంద్రకళ కిరణ్ భరత్ పాల్గొన్నారు



## తిమ్మాయపల్లి గ్రామంలో పిడుగు పాటు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 16సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తిమ్మాయపల్లి గ్రామంలో ఈదురు గాలులు,బారి వర్షం,పలుచోట్ల పశుగ్రాసాల గడ్డి కట్ట పై పిడుగు పడింది.ఆ సమయంలో గ్రామ ప్రజలు ఎవరు లేక పోవడంతో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదని గ్రామ ప్రజలు,రైతులు పీల్చుకున్నారు.



## భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి.... డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16 ...నగరం లో పల్లు చోట్ల కురుస్తున్న భారీ వర్షం నేపథ్యం లో జీహెచ్ఎమ్ సి అధికారులు, వారి సర్కిల్ పరిధి లో మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లకు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూహైదరాబాద్ లో గురువారం పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా రోడ్లపై నిలిచిపోయిన నీటిని జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్ సిబ్బంది తొలగిస్తున్నారని పేర్కొన్నారు.వివిధ ప్రాంతాల్లో ఉన్న డిఆర్ఎఫ్ సిబ్బందిని అలర్ట్ చేయాలని ఆదేశించినట్లు వారు తెలిపారు.రోడ్లపై నిలిచిపోయిన నీటిని విరిగిపడ్డ చెట్ల కొమ్మలను వెంటనే తొలగించాలని చెప్పారు.ఇంజనీరింగ్ అధికారులందరూ తమతమ ప్రాంతాల్లోని పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు.జిహెచ్ఎంసి కంట్రోల్ రూమ్ కు వచ్చే సమస్యలను క్షేత్రస్థాయి సిబ్బందికి వెంటనే తెలియజేయాలని సూచించారు.సిటిజన్స్ ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే జిహెచ్ఎంసి కాల్ సెంటర్ కి ఫిర్యాదు చేయాలని డిప్యూటీ మేయర్ సూచించారు.

## వీసీల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలి.....బీఆర్ఎస్వీ రాష్ట్రఉపాధ్యక్షుడు తుంగబాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16 ....రాష్ట్రంలోని కాలి అయినా అన్ని విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషిస్తున్నామని బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓయులో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేల విషయంలో ఎంపీల విషయంలో కార్పొరేషన్ నియామకాల విషయంలో ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించలేదని ఆరోపించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీలకు సామాజిక కోణంలో వీసీలు నియామకాలు చేపట్టాలని బీఆర్ఎస్వి నాయకులు తుంగ బాలు స్పష్టం చేశారు.దాదాపు 90 శాతం ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీ, అగ్ర వర్ణ పేదలు చదువుకునే విశ్వవిద్యాలయాలను మళ్ళీ దేశముఖ్ యూనివర్సిటీలుగా మార్చవద్దని తుంగబాలు హితవు పలికారు.వీసిల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించని పక్షంలో ఖచ్చితంగా సామాజిక తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.అలాగే యూనివర్శిటీల బలోపేతానికి నిధులను మంజూరు చేయాలని,యూనివర్సిటీల్లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంనకు తెలిపారు.లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలని కలుపుకొని పోరాడుతాం అని తెలిపారు.




## సీబీఎస్సీ ఫలితాల్లో పీఐఎస్ విజయ పరంపర

సికింద్రాబాద్, వార్త మిర్రర్, మే 16 ....... గండిపేటలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 98 శాతం మార్కులతో సహజ్ ముక్కా మొదటి స్థానంలో నిలిచాడు. ఆరాధ్య మెహదీరట్టా, స్ఫూర్తి కుప్పా 97 శాతం మార్కులతో రెండవ స్థానంలో నిలిచారు. అలాగే పోతుల ప్రవలిక, ఖోట్టి రోహిత్, సకీనా ఫాతిమా 96.2% మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. డీపీఎస్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అద్భుతమైన ఫలితాలను సాధించడంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, డీపీఎస్ స్కూల్స్ సీఈఓ మల్కా యశస్వి, వీఐఎఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ అండ్ డైరెక్టర్ శ్రీ జోహైర్ 10వ తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.స్కూల్ ప్రిన్సిపాల్ హేమ మాడభూషి మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు మొత్తం పాఠశాల విజయంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ను యాజమాన్యం అభినందించింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో రాకేశ్ రెడ్డి ని గెలిపించాలి

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే6 రవీంద్ర కుమార్

దేవరకొండ మే 16 వార్త మిర్రర్ :నల్లగొండ వరంగల్ %-% ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఏనుగుల రాకేశ్ రెడ్డి ని గెలిపించాలి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... ..కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలి అని ఆయన అన్నారు.రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలంటే.. ప్రశ్నించే రాకేష్ రెడ్డి లాంటి ఉత్సాహవంతుడు, యువకుడైన వ్యక్తి శాసనమండలికి ఎన్నిక కావాలి ఆయన కోరారు.రాకేశ్ రెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు అని ఆయన తెలిపారు.రాకేష్ రెడ్డి అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళారు అని,ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్ధాటి, రాకేష్ రెడ్డిని గెలిపించాలని అని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రెగటి మల్లికార్జున్ రెడ్డి,ఎంపీపీ



మాధవరం సునీతజనార్దన్ రావు,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, రమావత్ దస్రు నాయక్, లోకసాని తిరుపతయ్య, గాజుల ఆంజనేయులు, నట్వ గిరిధర్, కేసని లింగా రెడ్డి,బొయపల్లి శ్రీనివాస్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్, కేతవత్ శంకర్,జర్పుల లోక్య నాయక్,కేతావత్ రవీందర్,రమావత్ తులిసిరము,వాడిత్య బాలు, వింజమూరి రవి, దండేకర్ ప్రసాద్,గాజుల రాజేష్,పొట్ట మదు, నల్లగను సత్యనారాయణ,బాబా, మురళి, సురేష్, జమిర్, అంజి, తదితరులు ఉన్నారు.

# జగన్మోహన్ రెడ్డి వస్తేనే మా కుటుంబాలు బాగుంటాయి

విశాఖపట్నం వార్త మిర్రర్ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ మండుటెండను కూడా లెక్కచేయకుండా ఈ రెండు నెలల పాటు నిత్యం ప్రజలతోనే ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయం మళ్ళీ జగన్మోహన్ రెడ్డికి అందించాలంటూ ఉద్దేశం పని చేస్తున్న ప్రతి ఒక్కరికి కూడారానటువంటి కాలంలో కూడా అదే రకంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయితేనే మళ్ళీ పేదవాడికి మంచి జరుగుతుందన్నటువంటి అభిప్రాయం ప్రజల్లోకి వెళ్ళినప్పుడు ప్రజలతో మాట్లాడుతున్నప్పుడు ప్రజలకి వెళ్లి ఓట్లు విజ్ఞప్తి చేస్తు న్నప్పుడు వారిని చూసుకున్నటు వంటి స్పందన మాకు పూర్తిస్థాయిలో కనబడింది ముఖ్యంగా మహిళలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా మహిళలు ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని మళ్లీ జగన్మోహన్ రెడ్డి వస్తేనే మా కుటుంబాలు బాగుంటాయి మాకు మంచి జరుగుతుంది మమ్మల్ని ఆదుకుంటాడు అనేటువంటి నమ్మకం కూడా పూర్తిస్థాయిలో వారిలో కనపడతాం రకరకాల అయినటువంటి భిన్నభిప్రాయాలు పోలింగ్ పర్సంటేజ్ గతంలో కన్నా ఎక్కువ అయింది పోలింగ్ పర్సంటేజ్ ఎక్కువ అవ్వడం వల్ల ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చింది అనేటువంటి కొన్ని అభిప్రాయాల్ని కొన్ని మీడియా సంస్థలు గాని కొంత మంది వ్యక్తులు గాని మాట్లాడు తున్నారు ప్రతిపక్షాలన్నీ కూడా గతంలో 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు అప్పుడు కూడా చంద్రబాబు నాయుడు మీద ఉన్నటువంటి వ్యతిరేకతతో అంత పెద్ద ఎత్తున ఆరోజు రాజశేఖర్ రెడ్డి విజయం సాధించారు 2009కి వచ్చేసరికి కూడా అదే సందర్భంలో ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పుడు ఏ రకంగా కూటమి ఏర్పడిందో 2009లో కూడా ఆరోజు రాజశేఖర్ రెడ్డి మీద మహా కూటమి అప్పుడు కూడా అందులో తెలుగుదేశం పార్టీ సిపిఐ సిపిఎం టిఆర్ఎస్ ఇలా రకరకాల అయి నటువంటి రాజకీయ పార్టీలు అన్నీ కూడా



కలిసి మహాకూటమిగా ఏర్పడ్డాయి రాజశేఖర్ రెడ్డి మీద పోరాటం చేస్తే అప్పుడు కూడా 2004 కంటే 2009లో ఎక్కువ శాతం పోలింగ్ అయింది అప్పుడు కూడా ఇదే మాట అన్నారు రాజశేఖర రెడ్డి మీద వ్యతిరేకత వచ్చేసింది కూటమి అంత మహాకూటమంతా ఏర్పాటై పోయింది మహాకూటమి అధికారు లకు వచ్చేస్తుందని చెప్పి ఏం జరి గిందో చూసాం రేపు కూడా అదే రిపీట్ అవ్వబోతుందని అన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

### ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతపై దృష్టి సారించాలి

### ఆర్వోలకు సూచించిన జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లి కార్జున

విశాఖపట్టణం వార్త మిర్రర్ జూన్ 4వ తేదీన జరగబోయే కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు, ఇతర అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం ఉదయం నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై ఆయన చర్చించారు. పోలింగ్ అనంతరం ఆయా స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంల తరలింపు, ఇతర సాంకేతిక ప్రక్రియల పూర్తి, ఇతర అంశాల గురించి ఆయా ఆర్వోలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా సాగాయని, అందరూ సమష్టి కృషితో సేవలందించారని పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కౌంటింగ్ ప్రక్రియలో కూడా కొనసాగించాలని సూచించారు. ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతాపరమైన ఏర్పాట్లపై రోజువారీ సమీక్షించుకోవాలని ఆయా ఆర్వోలకు చెప్పారు. ప్రతి రోజూ స్ట్రాంగ్ రూమ్‌లను చూసిరావాలన్నారు. పోటీ చేసిన అభ్యర్థులతో రోజూ సంప్రదించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్లను కూడా నిర్ణీత సమయంలో స్ట్రాంగ్ రూమ్‌లకు చేరవేయాలని, భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్లను వేరు చేసి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నాటికి ఎలాంటి సాంకేతిక అంశాలు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని, అన్ని రకాలు సంసిద్ధంగా




ఉండాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు గాను ఆయా అధికారులకు, సిబ్బందికి శిక్షణా శిబిరాలను నిర్వహించాలని, అన్ని అంశాలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. అందరూ సమన్వయం వహించి ఫలితాల వెల్లడిలో ఎలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరిపడా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు.సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### రైతులను మోసం చేస్తే సహించేది లేదు






ములుగు, మే 16, వార్త మిర్రర్,రైతులకు కల్తీ విత్తనాలు అమ్మిన , రైతులను మోసం చేసిన సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర , డీఎస్పీ రవీందర్ లతో కలిసి ములుగు జిల్లాలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు విత్తన చట్టంపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ములుగు జిల్లా లో ప్రజలు ఎక్కువగా వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారని అలాంటి రైతులకు కల్తీ విత్తనాలు అమ్మిన , మోసం చేసిన సహించేది లేదని జిల్లాలో వ్యవసాయ, పోలీసుశాఖ, జిల్లాలోని విత్తన డీలర్లు సమన్వయంగా పనిచేస్తూ నకిలీ, కల్తీ విత్తనాలు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.వర్షాకాలం నాట్లు వేసే సమయం లో రైతులందరు విత్తనాల విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విత్తనాల విషయం లో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే వ్యవసాయాధికారులను సంప్రదించాలని... వ్యవసాయాధికారులు కూడా రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు చేయాలని సూచించారు.గ్రామస్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు పూర్తిస్థాయిలో విత్తనాలపై అవగాహన కల్పించే విధంగా వ్యవసాయశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. కల్తీ విత్తనాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలో కల్తీ విత్తనాల విక్రయాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. జిల్లా పోలీసుశాఖ, వ్యవసాయశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామని , విస్త్రత తనిఖీలు నిర్వహించి కల్తీ విత్తనాల విక్రయాలు జిల్లాలో లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి వ్యాపారం నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాలు అమ్మరాదని సూచించారు. ఎప్పటికప్పుడు స్టాక్‌బోర్డు, స్టాక్ రిజిస్టర్ విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలు మాత్రమే కొనాలని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి మందులు, విత్తనాలు, పురుగు మందులకు దుకాణదారులు తప్పనిసరిగా రశీదు అధించాలను పేర్కొన్నారు.పురుగు మందుల విషయంలో కాల పరిమితి అయిపోయిన పురుగుమందులు అమ్మకాలు చేసిన, పి సి లు లైసెన్స్ లో పొందుపరచకుండా స్టాక్ అమ్మిన, రైతులకు రసీదులు ఇవ్వకపోయినా, దుకాణదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సక్రమంగా లేకుండా అమ్మిన నకిలీ మందులు అమ్మిన దుకాణదారుల యజమానులకు క్రిమి సంహారక చట్టం 1968 ప్రకారం 10000 నుంచి 50 వేల రూపాయల జరిమానా మరియు 1 నెల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.విత్తనాల అమ్మకాల విషయంలో దుకాణదారులు కల్తీ విత్తనాలు అమ్మిన, కాలపరిమితి లేని విత్తనాలు అమ్మిన , లైసెన్స్ లేకుండా లేదా లైసెన్స్ రెన్యువల్ చేయకుండా వ్యాపారం చేసిన, చినిగిన సంచుల్లో విత్తనాలు అమ్మిన, విత్తనాల కంపెనీలకు సంబంధించిన లేబుల్స్ సరిగా లేకపోయినా, ధరల పట్టిక రికార్డ్స్ సక్రమంగా రాయకపోయినా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా, బిల్లులలో లాట్ నెంబర్లు రాయకపోయినా నెలవారి నివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించకపోయినా దుకాణా దారుల యజమానులపై విత్తనాల చట్టం 1966 , సీడ్స్ రూల్స్ 1968 , సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 , మరియు ఈ సి చట్టం 1955 ప్రకారం కేసులు నమోదు చేసి 1 నెల నుండి 7 సంవత్సరాలు వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఏడి కే.శ్రీపాల్ ,ఏటూరు నాగారం ఏడి యన్.శ్రీధర్ , జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు , సీడ్ డీలర్స్, పురుగు మందుల దుకాణదారుల యజమానులు ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టులో గుర్తుతెలియని మహిళా మృతదేహం



డిండి (గుండ్లపల్లి) మే 16 వార్త మిర్రర్ డిండి మండల కేంద్రంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన చోటుచేసుకుంది. డిండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం నాడు ఉదయం డిండి ప్రాజెక్టు వద్ద నీటిలో తేలియాడుతున్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. స్థానికులు డిండి గ్రామ పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్య కు సమాచారం అందజేశారు. అయన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నీటి నుంచి బయటకు తీశారు. మృతదేహం మహిళగా పోలీసులు గుర్తించారు.మృతురాలి వయస్సు దాదాపుగా 50 సంవత్సరాల వరకు ఉంటుందని, మృతదేహం కుళ్లిన స్థితిలో ఉందని, ఎత్తు 5.4 ఎత్తు ఉంటుందన్నారు. మృతురాలి చీర ఎరుపు రంగు, జాకెట్ ఆకుపచ్చ రంగులో ఉందని తెలిపారు. ఒంటిమీద ఎలాంటి ఆభరణాలు లేవని, ఆమె రెండు చేతులకు నాలుగ బంగారు రంగు గాజులు ఉన్నాయని తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన వారు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డిండి సర్కిల్ 8712670155, ఎస్ఐ డిండి 8712670223 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు...



## సిమెంట్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

వార్తమిర్రర్ యాచారం , ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 16లారీఢీకొని వ్యక్తి మరణించిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం, ఖుదాబాక్షపల్లి, గ్రామానికి చెందిన సిరపంగి అంతయ్య, (55) టీవీఎస్ ఎక్సెల్ లూనాపై కందుకూరు, లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మాల్, మర్రిగూడ, చౌరస్తా మూలమలుపు వద్దకు చేరుకోగానే వెనక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం పీపుల్స్ ఆసుపత్రికి స్థానికులు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడని కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



### అకాల వర్షం వల్ల కూలిన ఇల్లు

### ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్న బాధితుడు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 16తెలంగాణలోని పలు జిల్లాలలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మేఘాలు కమ్ముకొని అనేక చోట్ల ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది.ఈ ఈదురుగాలులు,ఆకార వర్షం వల్ల సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో చిట్టెల శంకర్ ఇల్లు భారీ వర్షం,ఈదురు గాలుల వళ్ళ ఇంటి పై కప్పు పూర్తిగా కొట్టుకొని పోయింది.ఆ సమయంలో కుటుంబ సభ్యులందరూ ఇంట్లో ఉన్న ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.అనంతరం బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వము తక్షన ఆర్థిక సహాయం చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు.



### మృతుని కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం

### లినాగార్జున కుటుంబాన్ని అన్ని విధాలాఆదుకుంటాం (వివిఆర్)

చింతపల్లి, వార్తమిర్రర్ మే 16చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన నారిమల్ల నాగార్జున అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ప్రముఖ వ్యాపారి, బిఆర్ఎస్ నాయకుడు వరికుప్పల వెంకట్ రాములు (వివిఆర్)పరామర్శించి, తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి వరికుప్పల వెంకట్ రాములు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాగార్జున కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. నాగార్జున కుటుంబాన్ని పరామర్శించిన వారిలో శేఖర్, కొండలు, ఇరగోటి శివ, కుర్మేటి ప్రశాంత్, వరికుప్పల రాజశేఖర్, మర్ల జంగయ్య, వరికుప్పల రమేష్,ఈద కిష్టపర్, ఎస్ కె జానీ, వరికుప్పల ఆంజనేయులు, నారిమళ్ల సుందరయ్య, వరికుప్పల శివ,నారిమళ్ల కిష్టమ్మ తదితరులు ఉన్నారు.

## కరెంట్ లేక ఇబ్బందులు పడ్డ గ్రామ ప్రజలు



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 16సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామములో ఈదురుగాలులతో భారీ వర్షం వల్ల శనిగరం సుబ్ స్టేషన్ నుండిబ్ గుగ్గిళ్ల కి వచ్చె కరెంట్ లైన్స్ శనిగరం సబ్ స్టేషన్ నుండి గుగ్గిళ్ల సబ్ స్టేషన్ వచ్చే విద్యుత్ ఇన్సులేటర్స్ కాలిపోయి గుగ్గిళ్ల గ్రామంలో విద్యుత్ లేక గ్రామప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.గుగ్గిళ్ల గ్రామ జూనియర్ లైన్ మెన్ వివరణ శనిగరం నుండి గుగ్గిళ్ల సబ్ స్టేషన్ కి వచ్చే వైర్స్ ఇన్సులేటర్స్ కలిపోయాయి.మరమ్మతు సకాలంలో పూర్తి చేస్తాం,గ్రామ ప్రజలు సహకరించాలని తెలిపారు.

# విశాఖలో చెవిరెడ్డి స్కామ్ వెయ్యి కోట్లు



విశాఖపట్నం వార్త మిర్రర్ ఋషికొండలో తవ్విన వందల కోట్ల గ్రావెల్ పోర్టుకు అమ్మకంలిపెందుర్తి గుర్రంపాలెం లో ఎ.పి.ఐ.ఐ.సి చెందిన 200 ఎకరాల్లో అక్రమ మైనింగ్మధురవాడ బక్కన్నపాలెంలా 208 కోట్ల అక్రమ టీడీఆర్జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్విశాఖపట్నం,మే 16:-నిత్యం దైవ నామస్మరంలో ఉన్నట్లు కనిపించే వైసీపీ శాసనసభ్యుడు,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోటరీలో ముఖ్యుడు అయిన చంద్రగిరి ఎం ఎల్ ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు ఏమాత్రం సంబంధం లేని విశాఖకు వేయి కోట్ల రూపాయలకు పైగా పంగనామాలు పెట్టారు. క్రైస్తవుడైన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను హిందువులు వ్యతిరేకించకుండా ఆయన ఇంట్లో గోశాల ఏర్పాటు చేసి పదేపదే ఆలయ సెట్లు నిర్మించి ఆ పలుకుబడితో విశాఖలో భారీ స్కాములు చేసేశారు. ఋషికొండ విధ్వంసకారుడు,వ్యాపారి ఆయనేబినామీలతో ఋషికొండను విధ్వంసం చేయించిన చెవిరెడ్డి భాస్కర రెడ్డి వేల లారీల గ్రావెల్ తో వందల కోట్లు సంపాదించారు. ఋషికొండను తవ్వగా వచ్చిన గ్రావెల్ రాళ్లను నిబంధనలకు విరుద్ధంగా సముద్రం ఒడ్డున సి ఆర్ జెడ్ ప్రాంతంలో డంపు చేయించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్కడి ఎర్ర మట్టిని మాత్రం విశాఖ పోర్టుకు తరలించి భారీగా లబ్ధి పొందారు.గంగవరం పోర్టు అధినేత ముఖ్యమంత్రి జగన్ కి సన్నిహితులు కావడం, స్వయంగా కారు చౌకుగా పోర్ట్ లోని విక్రయించడానికి చెవిరెడ్డి సొమ్ము చేసుకొని మట్టి కాంట్రాక్ట్ తెచ్చుకున్నారు. ఆ కారణంగానే ఋషికొండపై అవసరం లేని చోట, నిర్మాణాలు లేని చోట కూడా లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి అమ్ముకున్నారు. విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో ఆదాని నిర్మిస్తున్న బెర్త్ లు అవసరాల కోసం వందల కోట్ల విలువైన ఈ మట్టిని తరలించి అమ్ముకొని సొమ్ముచేసుకున్నారు.పెందుర్తి గుర్రంపాలెంలో భారీ స్కాంతనకు ఏమాత్రం సంబంధం లేని పెందుర్తి నియోజకవర్గం గుర్రంపాలెంలో 200 ఎకరాల్లో క్వారియింగ్ చేసి వందల కోట్లు సంపాదించారు. ప్రభుత్వం పరిశ్రమలుకని కేటాయించిన ఈ భూమిలో చాలా తెలివిగా మైనింగ్ చేశారు. ఈ ప్రాంతం లొ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం కాదని ప్రభుత్వ అధికారులతోనే సర్టిఫై చేయించి తన మైనింగ్ అవసరాలకు వాడుకున్నారు. కేవలం మైనింగ్ చేసేందుకే ఈ భూమిని పరిశ్రమలకు పనికి రాదని పలుకుబడితో సర్టిఫై చేయించారు. ప్రస్తుత పర్యాటక శాఖ మంత్రి రోజా ఏపీఐఐసీ చైర్మన్గా ఉండగా ఈ భూములకు నాట్ ఫిట్ ఫర్ ఇండస్ట్రీస్ అనే సర్టిఫికెట్ మంజూరు చేయించి దాని ఆధారంగా ఆ భూముల్లో మైనింగ్ చేసి సొమ్ము చేసుకున్నారు.బక్కన్నపాలెం లో రెండు వందల కోట్ల టిడిఆర్ఆంధ్ర ,తెలంగాణల్లో తాను చేస్తున్న సర్వేలకు డబ్బు కావాలంటూ మధురవాడ సమీపంలోని బక్కన్నపాలెం సర్వే నెంబర్ 2 లొ 208 కోట్ల టిడిఆర్ బాండ్లను తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితోదక్కించుకు న్నారు. నిబంధనలకు విరుద్ధంగా మహావిశాఖ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం చెవిరెడ్డికి లబ్ధి చేకూర్చేందుకు టి.డి.ఆర్ బాండ్లు మంజూరు చేశారు. ఇది అక్రమమంటూ ఫిర్యాదుల వెళ్లినా, తమకూ తెలిసినా తాడేపల్లి ప్యాలెస్ వత్తిడికి తలొగ్గారు.ఫార్మసిటీలో డంపులుపరవాడ లోని ఫార్మాసిటీలో పలువురు పారిశ్రామికవేత్తలను బెదిరించి,భయపెట్టి రసాయన వ్యర్థాల డంపులను చెవిరెడ్డి స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జిగా పనిచేసిన రాజ్యసభ సభ్యుడు పి. విజయ్ సాయి రెడ్డి ద్వారా ఈ డంపులతో వ్యాపారం చేసుకొంటున్నారు. ఈ కారణంగానే ఫార్మీ సిటీలో తరచూ ప్రమాదాలు జరిగినా అధికారులు ధైర్యంగా ఎవరిపైనా చర్యలు తీసుకోలేక పోతున్నారు.చెవిరెడ్డి బాటలో ఇంకెందరో..?తిరుపతి జిల్లా చంద్రగిరి శాసనసభ్యుడిగా ఉన్న చెవిరెడ్డి విశాఖకు వచ్చి ఐదేళ్లలో 1000 కోట్లకు పైగా వ్యాపారం చేశారంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో దోపిడీ ఎంతగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. వైయస్ జగన్ దోపిడి బృందం ఆస్తులను దోచుకుని ప్రకృతి వనరులను ధ్వంసం చేసింది. వీటన్నిటి పైన ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాం.రానున్న కూటమి ప్రభుత్వంలో వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కూటమి అధినేతలకు విజ్ఞప్తి చేస్తాం.ఈ సమావేశంలో జనసేన ఇంచార్జి పి వి స్ న్ రాజు,ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త నాగలక్ష్మి చౌదరి,టీడీపీ జోన్ కోఆర్డినేటర్ పోతన్నరెడ్డి,వార్డు అధ్యక్షుడు పోతు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.



### ఆర్టీసీ ఉద్యోగులకు పశంసా పత్రాలు, పురస్కారాలు అందజేత

### డిప్యూటీ ఆర్ ఎం సుచరిత

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 16 ఇబ్రహీంపట్నం డిపోలో గురువారం ప్రగతి రథచక్రాల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఆర్ఎం సుచరిత హాజరైనారు. వారి చేతుల మీదుగా పలు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు నగదు పురస్కారాలు అందజేయడం జరిగినది. డిప్యూటీ ఆర్ఎం సుచరిత మాట్లాడుతూ అవార్డులు తీసుకున్న వారిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు పనిచేయాలని ఇబ్రహీంపట్నం డిపోను అగ్రస్థానంలో నిలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకట నరసప్ప, ఏఎంఎఫ్ రామకృష్ణారెడ్డి, ఎ టీ ఐ నాయక్, సూపర్వైజర్లు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీనరసింహస్వామి

### కల్యాణమహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 16ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి దేవాలయం (సింహాగిరి ) ఆవరణలో జరిగే శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ భక్త బృందం, ప్రజా ప్రతినిధులు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలకు ఘనంగా జరిపించాలని తగిన ఏర్పాట్లను పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తన వంతు సహకారాన్ని అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు,పిఎసిఎస్ చైర్మన్ కంబాలపల్లి పాండురంగా రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఆలయ భక్త బృందం తాళ్లపల్లి కృష్ణ,జెలమోని రవీందర్,తామల్ల కృష్ణ, సోప్పరి లక్ష్మణ్,సూరమోని బాబు, శ్రీనివాస చారి నాయకులు బర్ల జగదీశ్వర్ యాదవ్, గాజుల గోపాల్, చింతం బాలరాజ్, పూజారి బర్కం లక్ష్మణా చారి,ఆలయ క్లర్క్ ఎం.శేఖర్ పలువురు భక్తులు పాల్గొన్నారు.



### వరంగల్ శ్రీ భద్రకాళి కళ్యాణ

### బ్రహ్మోత్సవాలకు హాజరైన రాష్ట్ర సగర సంఘం

### తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు: ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధివరంగల్ లోని శ్రీ భద్రకాళి అమ్మవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం వరంగల్ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవానికి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర గౌరవ అతిథులుగా హాజరయ్యారు. వందలాదిమంది సగర భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి అమ్మవారికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి రథోత్సవాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా సగర సంక్షేమ సంఘం అధ్యక్షులు సీత కమలాకర్ రావు సగర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర సగర మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి గాండ్ల స్రవంతి సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, స్థానిక కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్ సగర, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, వీరగంటి రవీందర్ సగర, వరంగల్ జిల్లా సగర సంఘం నాయకులు, యువజనులు, మహిళలు హాజరయ్యారు.



### మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ మాధవి కి ఏయూ డాక్టరేట్

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థిని, విశాఖలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఐ. మాధవికి డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఎల్.ఎస్.వి ప్రసాద్ పర్యవేక్షణలో డీజిల్ ఇంజన్ల లో ఉద్గారాలను తగ్గిస్తూ వాటి సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బయో డీజిల్ లో టైటానియం నానో పార్టికల్స్ ను జోడించి ఇంధనంగా ఉపయోగించి ఈ పరిశోధనను నిర్వహించారు. ఏ.యూ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిటిసి డాక్టర్ జి.సి రాజారత్నం, ఏ.ఓ ఐ. రఘు బాబు పాల్గొని మాధవిని అభినందించారు. ఈ సందర్భంగా విభాగ ఆచార్యులు, పరిశోధకులు విద్యార్థులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవికి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు



## నేటి సమాజంలో సోషల్ మీడియా పాత్ర కీలకం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 16 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం అహర్నిశలు ప్రజా క్షేత్రములో, సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీ ప్రతిష్ఠతను,గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి పౌరునికి చేరవేసిన సోషల్ మీడియా మిత్రులతో గురువారం హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు హొటల్ నందు సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో సోషల్ మీడియా కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి లంచ్ చేసి రాబోవు రోజుల్లో ప్రజా ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరవేసి అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలోకరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ దోనే వెంకటేశ్వర రావు, వివిధ నియోజక వర్గ కో ఆర్డినేటర్లు, మండల కో ఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.



## డెంగ్యూ పై అవగాహన

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 16 ఎలిమినేడు పరిధిలోని కొంగర కలాన్ లో డెంగ్యూపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమముల్ డాక్టర్ మోహన్ మాట్లాడుతూ దోమలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా వ్యాదులు వస్తాయని, లార్వదశలో వున్నప్పుడే నిర్మూలస్తే పైవ్యాదులను అరికటవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మోహన్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ భాగ్యలక్ష్మి , డాక్టర్ మమత,సిహెచ్ . గోపాల్ రెడ్డి, మసూద్ అలీ, డిపిఎండి వి. హెచ్ టిటస్ హెచ్ ఇ ఓ, అజయ్ కుమార్, హెచ్ ఎస్ మరియ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఖగోళంలో ఏం జరుగుతోంది.. వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది?


ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండ వచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి.





అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్‌షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు.

సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు.





## పేరు లేని గ్రహం కోసం

వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది. తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్ట్యుబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు.

## ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించింది

ప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి.

ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు. మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది. వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో ఊహ. సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట.

## వలయంలో కలవరం

సౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు. ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చునీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం. ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా.

భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400-800ల దూరంలో ఉందని అంటున్నారు. భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది. రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం కప్పబడి ఉందని ఊహిస్తున్నారు.

## అతుకుల వెతుకులాట

సాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. సూపర్ కంప్యూటర్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న ఖగోళ చిత్రాలన్నిటినీ పరిశీలిస్తూ ప్లానెట్ 9 కక్ష్య అని ఊహించే ప్రాంతంలో ఏదైనా వస్తువు కనిపిస్తుందేమో చూస్తున్నారు.హవాయి ద్వీపంలో మౌనాకి అనే నిద్రాణ అగ్నిపర్వతం మీద సుబారు టెలిస్కోప్ ఉంది. ప్రపంచంలో అతి పెద్ద దూరదర్శినులలో ఇదీ ఒకటి. ఇక్కడినుంచి తరచూ ప్లానెట్ 9 ఉనికిని గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది. చిలీలో వేరా రూబిన్ నక్షత్రశాల భూమి నుంచి కనిపించే ఆకాశం మొత్తాన్నీ దశలవారీగా చిత్రీకరించింది. ఆ డేటాను ఉపయోగించుకుని ప్లానెట్ 9 ఆనవాళ్లను గమనిస్తున్నారు. ఈ గ్రహం ప్రయాణిస్తున్నది అని ఊహిస్తున్న కక్ష్యలోని గ్రహశకలాలు, తోకచుక్కల్ని నిశితంగా గమనిస్తే వాటి మీద కచ్చితంగా ప్లానెట్ 9 ప్రభావం కనిపిస్తుంది. శాస్త్రవేత్తలు అదే చేస్తున్నారు. తక్కువ కాంతి ఉన్న ఖగోళ వస్తువులను కనుగొనేందుకు రేడియేషన్‌తో పనిచేసే టెలిస్కోపులను ఉపయోగిస్తారు. వెలుతురు లేకున్నా చల్లదనమో, వేడో ఉంటుంది కదా! ఇన్‌ఫ్రారెడ్ కిరణాల ద్వారా ఈ ఉష్ణోగ్రతలను పసిగట్టి, అక్కడ ఓ గ్రహమో, గ్రహశకలమో ఉన్నట్టు నిర్ధారించవచ్చు. ఈ సాంకేతికతతో పనిచేసే అధునాతన టెలిస్కోపులతో ప్లానెట్ నైన్ ఉనికిని గమనించే ప్రయత్నం జరుగుతున్నది

## గ్రహరాజు సూర్యుడు

వేద వాఙ్మయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి.

## ముందే కనుగొన్న భారతీయుడు?

నెప్ట్యూన్ ఆవలి గ్రహం గురించి ఇంతలా చర్చ జరుగుతున్న సమయంలో వందేండ్ల క్రితం ఓ భారతీయ ఖగోళ శాస్త్రవేత్త ప్రతిపాదించిన సిద్ధాంతం తెర మీదకు వచ్చింది. 1911లోనే వెంకటేశ్ కేటకర్ అనే శాస్త్రవేత్త, నెప్ట్యూన్‌కి ఆవల మరో రెండు గ్రహాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా వాటికి బ్రహ్మ, విష్ణు అని పేర్లు కూడా పెట్టాడు. ఫ్రెంచ్ ఖగోళ పత్రికలో ఈ సిద్ధాంతాన్ని ప్రచురించారు కూడా! ఈ వ్యాసం వెలుగులోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ప్లూటో గ్రహాన్ని కనుగొన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే %-% సూర్యుడి నుంచి ప్లూటో వరకు ఉన్న దూరం, సూర్యుడి చుట్టూ అది తిరిగే సమయం%ౌ% వెంకటేశ్ సూచించిన లెక్కలకు చాలా దగ్గరగా ఉండటం. మరి రెండో గ్రహం గురించి వెంకటేశ్ అంచనా నిజమో కాదో తెలియాలంటే, దాని ఉనికి గురించి పూర్తి సమాచారం రావాల్సిందే. దురదృష్టం ఏమిటంటే ఈ శాస్త్రవేత్త గురించి ఇటు ప్రజలకు కానీ, అటు వైజ్ఞానిక లోకానికి కానీ తెలియకపోవడం.

## పాపం ప్లూటో

నెప్ట్యూన్ గతిలో మార్పులకు కారణం ప్లూటోనే అని నిర్ధారించుకుంటే, మరో గ్రహం గురించిన ఆలోచన వచ్చేదే కాదు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని గ్రహించారు శాస్త్రవేత్తలు. ఓ గ్రహానికి ఉండాల్సిన- గుండ్రంగా ఉండటం, సూర్యుని చుట్టూ తిరగడం అనే లక్షణాలు ప్లూటోకి ఉన్నప్పటికీ దాని దారిలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేసుకునేంత శక్తి లేదు. ఓ గ్రహానికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఇదే. ఒకవేళ ప్లూటోను కనుక గ్రహంగా గుర్తిస్తే కైపర్ బెల్టులోని సెడ్నా, ఎరిల్ లాంటి ఇతర మరుగుజ్జు గ్రహాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది!

## రోచ్ లిమిట్

రెండు ఖగోళ వస్తువుల మధ్య కనీస దూరానికి సంబంధించిన పరిమితిని రోచ్ లిమిట్ సూచిస్తుంది. ఒక చిన్న ఖగోళ వస్తువు మరో పెద్ద వస్తువు గురుత్వాకర్షణకు లోను కావద్దొంటే%ౌ% పెద్ద వస్తువు వ్యాసార్థంతో పోలిస్తే చిన్న వస్తువు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ దూరంలో ఉండాలి. లేకుంటే చిన్న వస్తువు పెద్దదాని ఆకర్షణకు లోనవుతుంది. ఉదాహరణకు శని గ్రహం చుట్టూ ఉండే వలయాలు. శని గ్రహానికి చెందిన ఓ ఉపగ్రహం మధ్య దూరం శని గ్రహం వ్యాసంతో పోలిస్తే రెండున్నర రెట్ల కంటే తక్కువగా ఉండటంతో అది కాస్తా విచ్ఛిన్నమైపోయింది. ఆ భాగాలే శని గ్రహం చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయేమో అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సిద్ధాంతాన్ని పందొమ్మిదో శతాబ్దానికి చెందిన ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ రోచ్ ప్రతిపాదించాడు. అయితే ఇది భూమి చుట్టూ తిరిగే చాలా చిన్న పరిమాణంలో ఉండే కృత్రిమ ఉపగ్రహాలకు వర్తించదు.

## ఉన్నట్టా లేనట్టా!

ఖగోళాన్ని దుర్భిణి వేసి గాలిస్తున్నా ప్లానెట్ 9 కనిపించడం లేదు. నెప్ట్యూన్ దాటి వెళ్లిన వాయేజర్ 2, న్యూ హొరైజాన్స్ అనే వ్యోమనౌకలకు అక్కడ ఓ భారీ గ్రహం ఉన్న ఆనవాళ్లు కనిపించలేదు. అలాగని దాని ఉనికిని కొట్టిపారేద్దామంటే కైపర్ బెల్టులో ఉన్న వస్తువుల వింత ప్రవర్తనకు కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు ప్లానెట్ 9 కాకుండా ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు శాస్త్రవేత్తలు.

కైపర్ బెల్టులో లెక్కలేనన్ని మరుగుజ్జు గ్రహాలు, శకలాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటి కక్ష్య ఒకేలా సాగడం యాదృచ్ఛికం కావచ్చు.వలయాకారంలో ఎన్నో వస్తువులు ప్రయాణిస్తున్నప్పుడు, వాటిలోని కొన్ని భాగాలు ఆ వలయంతోపాటు సాగుతాయి. అదేమీ అసాధారణం కాదు. కైపర్ బెల్టులో నెలకొన్న పరిస్థితులకు కారణం ప్లానెట్ 9 మాత్రమే కాకపోవచ్చు అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఇది ఫలానా చోట ఉంది, ఇంత వైశాల్యంతో ఉంది అని వేసే అంచనాలు నిజం కాకపోవచ్చు అన్నది వారి వాదన. దానికి కారణం మరో గ్రహం కావచ్చు. అది మరింత దగ్గరగానో, చాలా దూరంలోనో ఉండవచ్చు. కోజొాయ్ మెకానిజం అనే సిద్ధాంతం చెప్పేదేంటంటే కొన్ని ఖగోళ వస్తువులు పరస్పర ఆకర్షణతో కలిసి తిరిగే అవకాశం ఉంది. దీనికి ప్లానెట్ 9 ప్రభావమే కారణం కానవసరం లేదు. ఈ కైపర్ బెల్టులోని వస్తువులను ఆకర్షిస్తున్న ప్లానెట్ 9 అసలు ఓ గ్రహమే కాకపోతే ఇంకేమిటి? అనే ప్రశ్న కూడా వస్తోంది. కృష్ణబిలాలు కూడా తమ చుట్టూ ఉన్న వాతావరణం మీద ఇలాంటి ప్రభావమే చూపిస్తాయి. కృష్ణబిలాలు కాంతిని సైతం మింగేస్తాయి కాబట్టి, వాటిని కనిపెట్టడం అంత తేలిక కాదు. ఎంత ప్రయత్నిస్తున్నా ప్లానెట్ 9 కనిపించకపోవడానికి కారణం ఇదేనేమో అని ఓ అనుమానం!

ప్లానెట్ 10 కూడా ఉంటుందా!

ప్లానెట్ 9 కైపర్ బెల్టులో భాగంగానో, దానికి సమీపంగానో ఉండవచ్చు. కానీ అక్కడితో సౌర కుటుంబం అంతమవదు. ఈ వలయానికి ఆవల మరో గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. కైపర్ బెల్ట్ ఒక్కసారిగా అంతమైపోయి, తర్వాత అంతా నిర్మానుష్యంగా ఉండటానికి కారణం%ౌ% ఆ గ్రహమే అంటున్నారు.

సౌర కుటుంబం చుట్టూ కైపర్ బెల్ట్ ఉంటే, మరింత దూరంలో ఊర్ట్ క్లౌడ్ అనే మరో వలయం ఉంటుంది. గడ్డకట్టిన వాయువులు, గ్రహశకలాలతో నిండి ఉండే ప్రదేశమిది. కొన్ని తోకచుక్కలు ఆవిర్భవించేది ఇక్కడే. ఇందులో టైకీ అనే ఓ భారీ గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు.

%ద్ఘుఎనిఝతీస ఔశీతీశ్రీసం% పేరుతో నాసా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి ఉన్నవారితో రకరకాల ప్రాజెక్టులు చేపడుతున్నది. నెప్ట్యూన్ ఆవల గ్రహాల ఉనికిని కనుక్కోవడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా రకరకాల గ్రహాల

ఉనికి బయటపడుతున్నది కానీ వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ తోచడం లేదు.

మొత్తానికి ప్లానెట్ 9 ఉందనే అనుమానం చాలా బలంగానే ఉంది. అందుకు అనుకూలంగా, ప్రతికూలంగా ఎన్నో సాక్ష్యాలూ ఉన్నాయి. మనిషి అల్పసంతోషి. ఓ కొత్త గ్రహం ఉందని తెలిసినప్పుడు%ౌ% దానివల్ల ఎలాంటి ఉపయోగం లేకున్నా ఓ తెలియని సంతోషానికి గురవుతాడు. అందుకే అందరూ ప్లానెట్ 9 ఉనికి పట్ల ఆశగా ఉన్నారు. ఒకవేళ మనం చెప్పుకొన్న చోట, ఊహించిన పరిమాణంలో ప్లానెట్ 9 లేకున్నా%ౌ% సౌర కుటుంబపు అంచుల లోపల ఏదో ఒక కొత్త గ్రహం దొరికేందుకు మాత్రం చాలా అవకాశాలే ఉన్నాయి. విశ్వానికి ఉన్న ప్రత్యేకతే అది. అందులో రాశికి కొదవ లేదు. రహస్యాలకు అంతం ఉండదు. అంతేకాదు%ౌ% బ్రహ్మాండాన్ని గమనించినప్పుడు, పరిశోధిస్తున్నప్పుడు మనం ఎంత సామాన్యులమో కూడా తెలిసొస్తుంది!

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038